AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 173 | శనివారం 17, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00






# కులగణన చారిత్రాత్మక నిర్ణయం

- ప్రజలకు మేలు చేసే నిర్ణయాలే తీసుకుంటాం...
- వెనుకబడిన వర్గాల సమాచారం సర్వే ద్వారా సేకరిస్తాం
- గత ప్రభుత్వం సర్వే వివరాలు బహిర్గతం చేయలేదు
- ఆ సమాచారం ఒక కుటుంబం దాచుకుంది
- ప్రభుత్వానికి ఏమైనా సూచనలు చేయొచ్చు
- ఇప్పటికైనా కెసిఆర్ అసెంబ్లీకి వచ్చి సూచనలు చేయొచ్చు
- చర్చను ప్రతిపక్షం తప్పుదోవ పట్టిస్తుంది
- కులగణన తీర్మానానికి అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం
- సీఎం రేవంత్‌రెడ్డి

2లో

శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కుల గణన తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి ఏకగ్రీవంగా అన్నిపార్టీల సభ్యులు మద్దతు తెలిపారు. లఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కులగణన తీర్మానం ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలపై సర్వే చేస్తామని తెలిపారు. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలనే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.



## ఢిల్లీ మద్యం కేసు.. పిటిషన్ విచారణ వాయిదా: సుప్రీంకోర్టు..

వార్త 2లో



## కాంగ్రెస్‌హయాంలో రైతులకు బ్యాంకుల మొండిచేయి : మోదీ

హరియాణ,అక్షిత ప్రతినిధి :

కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కు చట్టబద్ధత సహా పలు డిమాండ్లపై రైతులు తమ ఆందోళనను ఉధృతం చేస్తుండగా రైతులపై ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులకు లాభం చేకూర్చే పథకాలపై కసరత్తు సాగిస్తోందని అన్నారు. హరియాణలోని రెవారిలో ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం మోదీ బహిరంగ సభను ఉద్దేశించి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. కేంద్రంలో అంతకుముందు పదేండ్ల యూపీఏ హయాంలో రైతులకు చేసిందేమీ లేదని మోదీ దుయ్యబట్టారు. గతంలో రైతులకు రుణాలిచ్చేవారు కాదని, అలాంటిది కేంద్రం రైతులకు బ్యాంకు లోన్లు అందేలా గ్యారంటీ కల్పించిందని అన్నారు. రైతులకు తాము మోదీ గ్యారంటీ కల్పించామని, బ్యాంకులు అన్నదాతలకు గతంలో రుణాలిచ్చేవి కాదని, కానీ తాము రైతులకు గ్యారంటీ ఇచ్చామని మోదీ వివరించారు.



## బీజేపీలోకి పీఎల్ శ్రీనివాస్.. ఆయన చేరికతో కమలం పార్టీలో కొత్త జోష్..

వార్త 2లో




## ఏప్రిల్ మొదటి వారంలో పార్లమెంట్ ఎన్నికలు..

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

ఏప్రిల్ మొదటివారంలో పార్లమెంట్ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, ఫిబ్రవరి చివరి వారంలో కోడ్ మొదలవుతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బూత్ అధ్యక్షులు, ఆపై స్థాయి నాయకులతో ఆయన ఇంపీరియల్‌గార్డెన్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌లాల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రోత్సాహం వల్లే హైదరాబాద్ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణలో ఫిబ్రవరి 20 నుంచి అయిదు యాత్రలు ప్రారంభమవుతున్నాయని, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలకాలని సూచించారు. మోహన్‌లాల్ యాదవ్ మాట్లాడుతూ అయోధ్యలో ప్రారంభమైన జైశ్రీరామ్ నినాదం అరబ్ దేశాలకు వెళ్లిందన్నారు. కొమురవెల్లి రైల్వేస్టేషన్ శంకుస్థాపనకు రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కార్యక్రమంలో రాజ్యసభసభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యులు ఈటల రాజేందర్, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్ రావు, బీజేపీ కార్పొరేటర్లు, జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ దెబ్బకు ప్రజాభవన్‌కు పరుగులు

### మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ఎప్పుడు ప్రజల పక్షాన్నే పోరాడు తుందని మరోసారి రుజువైంది. అందుకు సీఎం రేవంత్‌రెడ్డిఉన్న ఫలంగా ప్రజా భవన్‌కు పరుగులు పెట్టడమే తాజా నిదర్శనం. అసెంబ్లీలో బీఆర్ఎస్ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి నేడు ప్రజాభవన్ కు వెళ్లాల్సి వచ్చిందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో కొద్దిసేపు చిట్ చాట్ చేశారు. ప్రతి రోజు ప్రజాభవన్‌కు వెళ్తానని ప్రగల్భాలు పలికిన సీఎం అధికారంలోకి వచ్చాక తొలిరోజు మాత్రమే వెళ్లారన్నారు. ఇదే విషయంపై బీఆర్ఎస్ ఆధారాలతో నిలదీశామన్నారు. దీంతో ఈ రోజు హడావుడిగా కేవలం అరగంట ముందు సమాచారం ఇచ్చి వెళ్తున్నారన్నారు. ఇదే విషయం నిన్ననే ప్రజలకు సమాచారమిస్తే చాలా మంది తమ బాధలు చెప్పుకునేందుకు వచ్చేవారని హరీశ్ రావు తెలిపారు.



## ఔరంగజేబులు ఉన్నది మీ పార్టీలోనే.. సీఎం రేవంత్‌కు పాడి కౌశిక్ సెటైర్


వార్త 2లో

## బలహీనవర్గాలకు లాభం జరగాలన్నదే మా ఆకాంక్ష : కేటీఆర్




హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

బలహీనవర్గాలకు లాభం జరగాలన్నదే తమ ఆకాంక్ష అని ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులగణనపై తీర్మానం సందర్భంగా జరిగిన చర్చలో ప్రసంగించిన కేటీఆర్.. కుల గణనను స్వాగతిస్తున్నామని చెప్పారు. కులగణనకు తీర్మానం చేస్తే సరిపోదని.. దానికి చట్టబద్ధత ఉండాలని సూచించారు. దీనికోసం బిల్లును తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం అవసరమైతే మరో రెండు రోజులు అసెంబ్లీ సమావేశాలని పొడిగించాలని అన్నారు. కుల గణన కోసం బిల్లు తీసుకొస్తే బీఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతిస్తామని తెలిపారు. బీసీ డిక్లరేషన్‌లోని అంశాలు అన్నింటినీ అమలు చేయాలని.. అప్పుడే కులగణన సఫలమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బలహీనవర్గాలైన బీసీల కోసం మంత్రిత్వ శాఖను పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని కేటీఆర్ అన్నారు. ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ పెట్టాలని గతంలోనే డిమాండ్ చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖపై రెండుసార్లు తీర్మానాలు చేసి పంపించామని తెలిపారు. ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీకి కూడా విజ్ఞప్తి చేశామని చెప్పారు. ఓబీసీ శాఖ పెడితే బీసీలకు రూ.2 లక్షల కోట్లు అయినా వస్తాయని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఆస్పత్రిలో చేరిన ప్రియాంక గాంధీ వాద్రా..

వార్త 2లో



బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు.

## బీఆర్ఎస్‌తో ఎట్టి పరిస్థితుల్లో పొత్తు ఉండదు

బీజేపీకి టచ్‌లో 8 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎంపీలు

ఎంపీ బండి సంజయ్

వార్త 2లో



## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న 'పట్నం' దంపతులు

వార్త 2లో

# దిల్లీ మద్యం కేసు.. పిటిషన్ విచారణ వాయిదా: సుప్రీంకోర్టు..

**దిల్లీ,అక్షిత ప్రతినిధి :**

లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వేసిన పిటిషన్ పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఫిబ్రవరి 28న విచారణ చేపట్టనున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. నళిని చిదంబరం, అభిషేక్ బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్లతో కాకుండా కవిత పిటిషన్ ప్రత్యేకంగా విచారిస్తామని తెలిపింది. లిక్కర్ కేసులో ఈడీ ఇచ్చిన నోటీసులను కవిత గతేడాది సుప్రీంకోర్టులో సవాలు చేశారు. తనపై ఈడీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశించాలని సుప్రీం కోర్టును కోరారు. ఈ పిటిషన్ ను పరిశీలించిన జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ల బెంచ్ ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. అయితే.. సుప్రీంకోర్టులో మహిళల ఈడీ విచారణ కేసు విచారణ పెండింగ్ లో ఉండటంతో లిక్కర్ కేసులో ఈడీ నోటీసులకు కవిత గైర్హాజరవుతున్నారు. కాగా.. దిల్లీ మద్యం కేసులో భాగంగా గతేడాది మార్చిలో కవితను ఈడీ అధికారులు మూడు రోజుల పాటు సుదీర్ఘంగా విచారించారు. ఈ క్రమంలో ఈడీ కార్యాలయం వద్ద కాకుండా మహిళ కాబట్టి తనను ఇంటి వద్దే విచారించాలని కోరుతూ కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విషయం కోర్టు పరిధిలో ఉన్నందున తాను విచారణకు హాజరు కాలేనని కవిత ఈడీ అధికారులకు సమాచారం ఇచ్చారు. విచారణకు హాజరు కాలేనన్న కవిత సమాధానంపై ఈడీ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

# బీజేపీలోకి పీఎల్ శ్రీనివాస్..

### ఆయన చేరికతో కమలం పార్టీలో కొత్త జోష్..

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో వివిధ హోదాల్లో పనిచేసిన పీ.ఎల్.శ్రీనివాస్, ఆయన కుమార్తె, ప్రముఖ విద్యావేత్త పి.ఎల్.అలేఖ్య బీజేపీలో చేరారు. సికింద్రాబాద్ మహబూబ్ కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బీజేపీ కండువాలను కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ విభాగం జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాంచందర్‌రావు, కార్పొరేటర్లు రాకేష్ జైస్వాల్, కొంతం దీపిక, బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు బి.శ్యామ్ సుందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, పెద్ది రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఔరంగజేబులు ఉన్నది మీ పార్టీలోనే.. సీఎం రేవంత్‌కు పాడి కౌశిక్ సెటైర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హరీశ్‌రావుకు అధికారం రావాలంటే ఔరంగజేబు అవతారమెత్తాల్సిందే అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. హరీశ్‌రావుపై ముఖ్యమంత్రి నోటికి వచ్చినట్లు మాట్లాడారని ... సంచలనం కోసం సీఎం తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నా రన్నారు. కేసీఆర్ చేసిన పనులు ఆయన చేసినట్లు చెప్పుకుంటున్నా రన్నారు. ఈ ప్రభుత్వం అందజేసిన నియామక పత్రాలు కేసీఆర్ ఇచ్చినవే అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రకటించిన నోటిఫికేషన్ కాకుండా అదనంగా రెండు లక్షల ఉద్యోగాలు నింపాలని డిమాండ్ చేశారు.

# ఆస్పత్రిలో చేరిన ప్రియాంక గాంధీ వాద్రా..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చేరారు. ఈ సమాచారాన్ని ఆమె స్వయంగా ట్వీట్ చేస్తూ సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఆ ట్వీట్‌లో 'భారత్ జోడో న్యాయ యాత్ర ఉత్తరప్రదేశ్ చేరుకోవడానికి తాను చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని తెలిపారు. కానీ అనారోగ్యం కారణంగా, ఈరోజే ఆసుపత్రిలో చేరాల్సి వచ్చిందని యాత్రలో పాల్గొనలేక పోతున్నానని ప్రియాంక గాంధీ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# బీఆర్ఎస్‌తో ఎట్టి పరిస్థితుల్లో పొత్తు ఉండదు

### బీజేపీకి టచ్‌లో 8మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎంపీలు

### ఎంపీ బండి సంజయ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు సిట్టింగ్ ఎంపీలు బీజేపీతో టచ్‌లో ఉన్నారని పార్లమెంట్ ఎన్నికల వేళ బింగ్ బాంబ్ పేల్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో ఎట్టి పరిస్థితుల్లో పొత్తు ఉండదని ఆయన తేల్చి చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటాయని జరుగుతోన్న ప్రచారమంతా కేసీఆర్ ఆడుతోన్న నాటకమని కొట్టి పారేశారు. సాక్ష్యాత్తు ప్రధాని మోడీనే బీఆర్ఎస్ నేతల అవినీతిపై విమర్శలు చేశారని.. అటువంటి వారితో మళ్లీ పొత్తు ఎలా ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్ తెలంగాణలో అధికారంలో ఉన్నప్పుడే కేసీఆర్‌ను ఎన్డీఏ కూటమిలో చేర్చుకోలేదు.. అలాంటిది ఇప్పుడు ఆ పార్టీతో పొత్తు ఎలా పెట్టుకుంటామన్నారు. తెలంగాణలో 17కి 17 ఎంపీ సీట్లు బీజేపీనే గెలుస్తోందని దీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఎన్డీఏ 400 సీట్లు గెలుస్తుందని బండి జోస్యం చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు కూడా గెలిచే అవకాశమే లేదన్నారు. అసలు బీఆర్ఎస్ పార్టీకి ఎంపీ అభ్యర్థులు లేరని.. ఉన్నవాళ్లు కూడా పక్కచూపులు చూస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంపీగా పోటీ చేయమని అభ్యర్థులను కేసీఆర్ బ్రతిమిలాడుతున్నాడని అన్నారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న 'పట్నం' దంపతులు

**హైదరాబాద,అక్షిత ప్రతినిధి :**

టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ మామ, బీఆర్ఎస్ నేత కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆయన హస్తం కండువాను కప్పుకున్నారు. ఈరోజు ఆయనతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి దీపాదాస్ మున్షీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే వికారాబాద్ జెడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి తన భర్త మహేందర్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సునీతా మహేందర్ రెడ్డి కాసేపటి క్రితమే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కూడా హస్తం గూటికి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పలువురు నాయకులు ఈ పార్టీలో చేరుతున్నారు. కాగా, పటాన్‌చెరు నియోజకవర్గం నాయకుడు నీలం మధు బీఎస్పీకి రాజీనామా చేసి నిన్న కాంగ్రెస్‌లో చేరారు.

# కులగణన చారిత్రాత్మక నిర్ణయం

### ప్రజలకు మేలు చేసే నిర్ణయాలే తీసుకుంటాం...
### వెనుకబడిన వర్గాల సమాచారం సర్వే ద్వారా సేకరిస్తాం
### గత ప్రభుత్వం సర్వే వివరాలు బహిర్గతం చేయలేదు
### ఆ సమాచారం ఒక కుటుంబం దాచుకుంది
### ప్రభుత్వానికి ఏమైనా సూచనలు చేయొచ్చు
### ఇప్పటికైనా కెసిఆర్ అసెంబ్లీకి వచ్చి సూచనలు చేయొచ్చు
### చర్చను ప్రతిపక్షం తప్పుదోవ పట్టిస్తుంది
### కులగణన తీర్మానానికి అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం
### సిఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కులగణన తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి ఏకగ్రీవంగా అన్నిపార్టీల సభ్యులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కులగణన తీర్మానం ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలపై సర్వే చేస్తామని తెలిపారు. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలనే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. వెనుకబడిన వర్గాల సమాచారాన్ని సర్వే ద్వారా సేకరిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే వివరాలను బహిర్గ తం చేయలేదని వెల్లడించారు. ఆ సమాచారాన్ని ఒక కుటుంబం తన దగ్గర దాచుకుందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా తాము కులగణన తీర్మానం ప్రవేశపెట్టామని చెప్పారు. దీనిని కూడా ప్రతిపక్షం చర్చను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని అసహనం వ్యక్తం చేశారు. తాను ప్రతిపక్ష నాయకులకు ఒక సలహా ఇస్తున్నానని.. దీనిపై ఎవరికి అనుమానం ఉన్నా నిర్భయంగా ప్రస్తావించొచ్చని అన్నారు. ప్రభుత్వానికి ఏవైనా సూచనలు చేయాలనుకున్నా చేయొచ్చని తెలిపారు. ప్రతిపక్షం ఇచ్చే సహేతుకమైన సూచనలను పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికైనా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు చేయాలని కోరారు.

# ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండల పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వద్దే సందీప్ కుమార్ ను శుక్రవారం నాడు రాయపర్తి టౌన్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమ%శీ%లో రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ ప్యాక్స్ డైరెటర్ కుంట రమేష్ మాచర్ల ప్రభాకర్ కోతి వీరాన్న గార ఉప్పల స్వామి ఎండీ రఫీ భాషబోయిన సుధాకర్ చందు లింగయ్య బక్కతట్ల సాయిలు నాగుల రాంబాబు రఫిక్ పూజారి సాగర్ రియాజ్ నవీన్ ప్రవీణ్ సురేష్ లు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు భరోసా

**కొడంగల్, అక్షిత ప్రతినిధి :**

కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలోని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలం నాస్కన్పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సాయప్ప కుటుంబ సభ్యులకు రూ 1,60,000 బాధిత కుటుంబ సభ్యులకు తిరుపతిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గా మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య




**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గా మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య నియామకమయ్యారు. చైర్మన్తో పాటు సభ్యులుగా ఎం.రమేశ్, సంకేపల్లి సుధీర్ రెడ్డి, మాలోత్ నెహ్రూనాయక్ను నియమిస్తూ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిషన్ చైర్మన్ తో పాటు సభ్యులు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు. సిరిసిల్ల రాజయ్య గతం లో జెడ్పీ సీఈవో గా చేసిన అనుభవం తో పాటు తెలంగాణ ఉద్యమం నడుస్తున్న క్రమం లో పార్లమెంట్ సభ్యునిగా కూడా చురుకైన పోషించిన అనుభవం ఉన్నది.

# చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని ప్రతిపాదించిన ఎమ్మెల్యే పల్లా

చేర్యాల,ఫిబ్రవరి 16 అక్షిత ప్రతినిధి: చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలంటూ శుక్రవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని కోరారు. చేర్యాల ప్రాంతంలోని చేర్యాల మున్సిపాలిటీ, చేర్యాల రూరల్ మండలం, కొమురవెల్లి,మద్దూరు మరియు దులిమిట్ట ఈ ఐదు మండలాల ప్రాంతంలో సుమారు రెండు లక్షల వరకు ప్రజలు ఉంటారని తెలిపారు. వీరి అవసరాలకు రెవెన్యూ పనుల మీద సిద్దిపేటకు,వ్యవసాయ సమస్యలకు గజ్వేల్, పోలీస్ మరియు విద్యుత్ సమస్యలకు హుస్నాబాద్ కు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. కావున చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తే, ప్రభుత్వ కార్యాలయాలకు కావలసిన ఇంటగ్రెట్ కాంప్లెక్స్ కూడా ఉందని, మరికొన్ని కార్యాలయాలు చేర్యాలకు చేర్చి , తొందర్లోనే చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ప్రకటించి, చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.



# కాంగ్రెస్ లో చేరిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

**వరంగల్ ,అక్షిత బ్యూరో:**

పరకాల మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మొలుగూరి భిక్షపతి శుక్రవారం హైదరాబాద్లోని గాంధీభవన్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు పరకాల మాజీ ఎంపీపీ పావుశెట్టి సుకన్య, బిజెపి నాయకులు దుబాసి వెంకటస్వామి, బలబద్ర రాజు, దేవు శ్రీను కాంగ్రెస్ పార్టీలో చేరారు. రెండు సార్లు పరకాల సర్పంచ్ గా, ఒకసారి జెడ్పీటీసీగా, ఉమ్మడి వరంగల్ జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్, ఎమ్మెల్యేగా పనిచేసిన మొలుగూరి భిక్షపతి చేరికతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావును కలిసిన.భాస్కర్ రెడ్డి.




**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును శుక్రవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఓ.సి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# టీ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

ప్రశాంత్ నగర్ లో వడ్డేపల్లి రాజేశ్వర్ రావు అభిమాని బాలానగర్ సాయి సోదరుడు లోకేష్ ఎస్.ఎ.టీ మరియు స్నాక్స్ షాప్ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి వ్యాపారాన్ని దినదిన అభివృద్ధి పరచాలని అన్నారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సమంత్ గౌడ్, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యప్రదేశ్, ముఖ్యమంత్రిని కలిసిన నిడిగొండ నరేష్ కుమార్....

**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కట్కూరు గ్రామవాసి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి నీ కలిసిన వాస్విక్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్, మాట్లాడుతూమా చిరకాల మిత్రుడు, స్వయంకృషితో మామూలు కార్యకర్త స్థాయి నుండి 2 సార్లు ఎమ్మెల్యేగా,1సారి మినిస్టర్ గా ఎన్నుకోబడి ప్రస్తుతం మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి హోదాలో తొలిసారిగా హైదరాబాద్ వచ్చిన. డాక్టర్,మోహన్ యాదవ్,ని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలపడం జరిగింది.పదవి హోదాలో బిజీ షెడ్యూల్ లో ఉన్నప్పటికీ వాస్విక్ ఫౌండేషన్ సేవల గురించి అడిగి తెలుసుకుని అభినందనలు



తెలిపారు.నా చిరకాల మిత్రుడు ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వడం నాకు చాలా ఆనందం ఉంది.తను పదవుల కన్నా స్నేహానికి ఇచ్చే విలువ చాలా గొప్పగా నచ్చింది.వీలు చూసుకొని ఒకసారి మధ్యప్రదేశ్ కి రావాల్సిందిగా ఆహ్వానించాడు అని తెలిపాడు. ఎంపీ ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మురళీధర్ రావు,మహేందర్ వర్మ, నవనీత్ సింగ్, హేమంత్ తదితరులు ఉన్నారు.

# ' బెల్ట్ ' జోరు

- గ్రామాల్లో విచ్చలవిడిగా నిర్వహణ
- యథేచ్ఛగా వైన్స్ షాప్ ల నుంచి మద్యం సరఫరా
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు

నకిరేకల్ అక్షిత ప్రతినిధి




మండలంలో బెల్ట్ షాప్ ల నిర్వహణ జోరుగా కొనసాగుతోంది. మండల పరిధిలో 24 గ్రామాలు ఉండగా ప్రభుత్వం నాలుగు వైన్స్ షాపులు మంజూరు చేసింది. మండల కేంద్రంలోనే నాలుగు షాపులు ఉన్నవి. మండల పరిధిలోని గ్రామాల్లో వీధివీధినా బెల్ట్ దుకాణాలు దర్శనం ఇస్తున్నాయి. ఓ గ్రామంలో 20 కి పైగా బెల్ట్ దుకాణాలు






ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఈ షాపులన్నింటికీ మండలంలోని వైన్స్ షాప్ ల నుంచే మద్యం సరఫరా జరుగుతున్నది. మద్యం క్రయవిక్రయాలపై అనేక నిబంధనలు ఉన్నా వాటిని బేఖాతర్ చేస్తూ విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తున్నారు. ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం వైన్ షాపుల నుంచి కొద్ది దూరం మాత్రమే మద్యం సరఫరా చేయాల్సి ఉంటుంది. అది కూడా రిటైల్ లో కొనుగోలు చేయాల్సిందే తప్ప హోల్ సెల్ లో సరఫరా చేయడానికి వీల్లేదు. నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి ఐదు లీటర్ల వరకు మాత్రమే మద్యం తరలించడానికి అనుమతి ఉంది. కానీ ఇవేమీ పట్టించుకోకుండా వైన్స్ యజమానులు ప్రతి ఊరిలో ఉన్న బెల్ట్ షాపునకు వందల సంఖ్యల్లో మద్యం బాటిల్లు తరలిస్తున్నారు. ఇదేమని అడిగే నాథుడే లేడు. బెల్ట్ షాపులపై ఎలాంటి మార్గదర్శకాలు లేకపోయినా గ్రామాల్లో విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు. వీరికి రాజకీయ నాయకుల అండ ఉండటంతో అధికారులు చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారు. మద్యం విక్రయాలపై పలుమార్లు గ్రామాల్లో ఫిర్యాదులు చేసినా ఎక్సైజ్ అధికారులు, పోలీసులు పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా స్పందించి బెల్ట్ షాపులకు అక్రమంగా తరలిస్తున్న వైన్స్ షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మరో అవినీతి తిమింగలం

## ఏసీబీకి చిక్కిన నల్గొండ ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్

నల్లగొండ అక్షిత బ్యూరో



మరో అవినీతి తిమింగలం ఏసీబీ వలకు చిక్కింది. నల్గొండ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసీబీ అధికారులకు చిక్కారు. ఔషధాల టెండర్ కోసం వెంకన్న అనే వ్యాపారి నుంచి సూపరింటెండెంట్ లచ్చునాయక్ డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ క్రమంలో పక్కా ప్లాన్ తో వెంకన్న నుంచి లచ్చునాయక్ ఆయన నివాసంలో డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రికి గత రెండేళ్లుగా ఔషధాలు సరఫరా చేస్తున్నట్లు వ్యాపారి వెంకన్న తెలిపారు. కొన్నాళ్లుగా సూపరింటెండెంట్ 10 శాతం కమీషన్ తీసుకుంటున్నారని ఇటీవల అధిక శాతం కావాలని డిమాండ్ చేసినట్లు వెల్లడించారు. నెల రోజుల క్రితం రూ.లక్ష ఇవ్వగా 4 రోజుల క్రితం మరో రూ.3 లక్షలు డిమాండే చేశారని చెప్పారు. అడిగిన డబ్బులు ఇవ్వకుంటే టెండర్లు పిలిచి బయటి వారికి ఇస్తామని బెదిరించినట్లు పేర్కొన్నారు. డబ్బులు కట్టలేక ఏసీబీ డీఎస్పీని సంప్రదించగా వారి సూచన మేరకు శుక్రవారం ఉదయం సూపరింటెండెంట్ కు డబ్బులు ఇచ్చానని చెప్పారు. అదే సమయంలో ఆయన్ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెండ్ గా పట్టుకున్నారని వెంకన్న వివరించారు.

# నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలనీ వామపక్ష విద్యార్థి సంఘాల నిరసన

వరంగల్ అక్షిత బ్యూరో:

శుక్రవారం వరంగల్ జిల్లా కేంద్రంలోని ఎంజీఎం సెంటర్లో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్లా శరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి అర్జున్ ఏఐఎస్బి జిల్లా నాయకులు అరవిందు ఏఐడీఎస్ఓ జిల్లా నాయకులు సత్య లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలో విద్యార్థులకు శాస్త్రీయమైన భావాలను జపిస్తూ విద్యార్థులకు విద్యను




దూరం చేస్తుందని అన్నారు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన జాతీయ విద్యా విధానంలో శాస్త్రీయమైన భావాలను పాఠ్యాంశాల నుండి తీసివేసి అశాస్త్రీయమైన భావాలను పెట్టి విద్యార్థులలో మతకల్లోలు సృష్టించే ప్రయత్నం బిజెపి చేస్తుందని అన్నారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ యూనివర్సిటీలను కాపాడుకోవాలని అన్నారు చరిత్రను ఒకరికరిస్తూ చేస్తున్న ఎన్సీఈఆర్టీ సిలబస్ మార్పులను ఆపాలి అని అన్నారు అదేవిధంగా యూనివర్సిటీ గ్రాండ్స్ కమిషన్ నిధులను తగ్గించి బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్రను మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్సాంపల్లి సాగర్ నాయకులు రమేష్ రాకేష్ ప్రవీణ్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ ఆధ్వర్యం లో నిరసన ప్రదర్శన




వరంగల్ ,అక్షిత బ్యూరో:

దేశవ్యాప్త కార్మిక కర్షక సమ్మె లో బాగంగా సిఐటియు అక్కెనపల్లి యాదగిరి ఆధ్వర్యం లో వరంగల్ ఎనుమాముల మార్కెట్ ముందు కార్మికులు రైతుల తో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమం లో సీఐటియు నాయకులు పాల్గొన్నారు.

# సింగం అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శ, ఆర్థిక సాయం..కంచర్ల భూపాల్ రెడ్డి



అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:

గత నాలుగు రోజులక్రితం ప్రమాదం లో మరణించిన మాడుగుల పల్లి మండలం, కొత్తగూడెం గ్రామానికి చెందిన స్టానికమాజీ సర్పంచ్ సింగం శివ, చిన్నాయిన సింగం అంజయ్య కుటుంబ సభ్యులను నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పరామర్శించి తమ సానుభూతిని తెలియచేసారు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తక్షణ సహాయంగా 10,000/-రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. త్వరలోనే బిఆర్ఎస్ పార్టీ ఇన్సరెన్స్ 2 లక్షల రూపాయలు అందచేస్తామని తెలియచేసారు. ఆయన వెంటతిప్పర్తి మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్, సీనియర్ నాయకులు కందిమళ్ళ నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సింగం శివ, గడ్డం ప్రభాకర్ రెడ్డి,గడ్డం శంకర్ రెడ్డి, గడ్డం భాస్కర్ రెడ్డి , ఏడుకొండలు, వెంట ఉన్నారు.

# కార్పొరేషన్ ఎదుట నిరసన

వరంగల్, అక్షిత బ్యూరో:

కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగిన ఆలిండియా సమ్మెలో హనుమకొండ వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్ లో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, స్వచ్ఛ ఆటో కార్మికులు, ఫిల్టర్ బట్టి కార్మికులు, మలేరియా కార్మికులు, హార్టికల్చర్ కార్మికులు పారిశుధ్య కార్మికులు పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ ధర్నా కార్మిక సమ్మె, కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు ఉప్పలయ్య బొట్ల బిక్షపతి, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఏల్పుల ధర్మరాజు తదితరులు మాట్లాడారు కార్మికులు డ్రైవర్లు పాల్గొన్నారు.




# న్యాయంకై రోడ్డెక్కిన కోట్లాది కార్మికులు

## -టీయుడబ్ల్యూజే నేత విరాహత్ అలీ







హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :


కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు, కార్పొరేట్ విధానాలపై చార్జ్ షీట్ ప్రకటిస్తూ ఇవ్వాళ దేశవ్యాప్తంగా 50కోట్ల మంది కార్మికులు రోడ్డెక్కారంటే, దేశంలో అచ్చేదిన్ ఎక్కడున్నాయో? స్పష్టమైపోతుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్(టీయూడబ్ల్యూజే) నేత కే.విరాహత్ అలీ విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ, కార్మిక, రైతు, ప్రజాస్వామ్య హక్కుల సాధనకై, శుక్రవారం నాడు ఇందిరాపార్కు వద్ద "జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్" నిర్వహించిన కార్మికుల సమ్మెకు టీయూడబ్ల్యూజే పక్షానా సంఘీభావం ప్రకటించి ఆయన ప్రసంగించారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా కార్మిక లోకం 27సార్లు సమ్మెకు దిగిందని, గత సమ్మెల్లో దాదాపు 30కోట్ల మంది కార్మికులు భాగస్వామ్యమైతే, ఇవ్వాళ జరుగుతున్న సమ్మెలో 50కోట్ల మంది కార్మికులు పాల్గొనడం బట్టి చూస్తే కార్మిక, కర్షకుల సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి అర్థమైపోతుందని విరాహత్ అలీ ఎద్దేవా చేశారు. దేశంలో ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తెస్తున్న మార్పులు-చట్టాలు భూమి నుండి, వ్యవసాయం నుండి రైతులను దూరం చేసి, కార్పొరేట్ సంస్థల ఆధిపత్యం పెంచడానికేనన్నారు. దేశంలో ఉద్యోగ, ఉపాధి కల్పన క్షీణించి పోయిందని, శ్రామికుల నిజ వేతనాలు 20శాతం తగ్గాయని, ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలిలో మన దేశం 111వ స్థానంలో ఉండడం విచారకరమని విరాహత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో ఐఎన్ టియూసి, ఎఐటియూసి, సిఐటియూ, బిఆర్ టియు తదితర కార్మిక సంఘాలకు చెందిన వేలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

# దళితుల భూములకు ముప్పు విస్తరణ వద్దు..

## సాగర్ సిమెంట్స్ మైనింగ్ విస్తరణ

## 17 న సాగర్ సిమెంట్స్ మైనింగ్ విస్తరణ పబ్లిక్ హియరింగ్








మఠంపల్లి ,అక్షిత న్యూస్ :

సాగర్ సిమెంట్స్ మైనింగ్ విస్తరణ దళితుల భూములకు ముప్పు పొంచి ఉంది. ఈ విస్తరణతో వెదజల్లే కాలుష్యం...సాగుకు అనుకూలంగా ఉన్న భూములు సారాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. మా భూములకు ముప్పు వాటిల్లే సాగర్ సిమెంట్స్ మైనింగ్ విస్తరణ వద్దు అంటూ దళితులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. 40 ఏళ్లుగా సాగర్ సిమెంట్స్ ఉన్నప్పటికీ స్థానికులకు ఎలాంటి ఉపాధి లేదని దళితులు మండిపడ్డారు. అయినప్పటికీ అధికారులను మచ్చిక చేసుకొని ఈ నెల 17న ప్రజాభి ప్రాయ సేకరణకు ముహూర్తం ఖరారు చేశారు. వివరాల్లోకి వెళితే...మఠంపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి సాగర్ సిమెంట్ పరిశ్రమ సున్నపు రాయి గని యొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని 3.8 నుండి 5.4 యంటిపిఏకు పెంచుటకు, వీటితో పాటు 1%ఇ%1000 టిపిహెచ్ క్రషర్ ను నెలకొల్పుటకు ప్రస్తుతం ఉన్న లీజ్ ఏరియా అయిన 328.58 హెక్టార్ లలో సున్నపు రాయి గనిని విస్తరించుటకు ఈనెల 17 న ప్రజల యొక్క అభిప్రాయ సేకరణ కొరకు అధికారుల సమక్షంలో పబ్లిక్ హియరింగ్ నిర్వహించనున్నారు. పెదవీడు రెవెన్యూ పరిధిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు తీవ్ర వ్యతిరేఖత చూపిస్తున్నారు. మైనింగ్ నిర్వహణకు అతి దగ్గరలోనే దళితుల సాగుకు అనుకూలంగా ఉన్న పంట పొలాలు ఉండటంతో మైనింగ్ నుంచి వచ్చే కాలుష్యం వలన భవిష్యతులో తమ భూమి కూడా సారాన్ని కోల్పోతాయని భూగర్భ జలాల సామర్థ్యాలు తగ్గుతాయని వాపోతున్నారు. పరిశ్రమ ఏర్పడి 40ఏళ్లు అవుతున్నప్పటికీ సంబంధిత గ్రామాలు ఏమాత్రం అభివృద్ధికి సహకరించలేదని విద్యా అర్హతలు ఉన్న స్థానికులకు తగిన ఉద్యోగాలు కల్పించలేదని అన్నారు. ఈ పరిశ్రమ వల్ల తమకు ఎలాంటి ఉపయోగం లేదని మైనింగ్ విస్తరణకు అభ్యంతరం తెలిపారు. ఇప్పటికే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తెలంగాణ, సూర్యాపేట జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈఓ, జిల్లా పరిశ్రమ శాఖకు ఫిర్యాదులు చేశామని అన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# పోరాటాలకు మారుపేరు చేర్యాల ప్రాంతం మంత్రి కోమటిరెడ్డి



చేర్యాల,ఫిబ్రవరి 16 అక్షిత ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్రంలోనే ఒకటైన పోరాటాలకు మారుపేరు చేర్యాల అని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో చేర్యాల ప్రాంతం గురించి ఆయన మాట్లాడుతూ గతంలో నేను ఎంపీగా ఉన్న హయంలోనే చేర్యాల రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కోసం నాయకులతో కలిసి దీక్షలు చేసి ఉన్నత అధికారులను కలిశామని అన్నారు. చేర్యాల చరిత్ర గల ప్రాంతమని, రెవిన్యూ డివిజన్ ఏర్పాటు విషయంపై సీఎం రేవంత్ రెడ్డి తో చర్చిస్తామని తెలిపారు.

# మిర్యాలగూడ డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రాజు





మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ డిఎస్పీగా కె. రాజశేఖర్ రాజు శుక్రవారం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న పి. వేంకటగిరి నుండి బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ ఎసిపి పని చేస్తున్న ఆయన బదిలీపై మిర్యాలగూడకు వచ్చారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. సైబర్ నేరాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. శాంతిభద్రతల, దొంగ తనాల నివారణలో ప్రజా సహకారం అవసరమన్నారు. ఆయన కు ఒన్, టూ, రూరల్ ఇన్స్పెక్టర్లు దుర్గాప్రసాద్, నాగార్జున, వీరబాబు, ఎస్ఐలు స్వాగతం పలికారు.

# అడుగంటిన కొండాపూర్ చెరువులు ఆందోళనలో రైతు బిడ్డలు



చేర్యాల(ధూళిమిట్ట) ఫిబ్రవరి 16 అక్షిత ప్రతినిధి:

దులిమిట్ట మండలంలోని ఉమ్మడి కొండాపూర్ గ్రామపంచాయతీకి సంబంధించిన 18 నుంచి 20 గిరిజన తండాలు ఉన్నాయి. ప్రభుత్వాలు ఎన్ని మారినా ఇక్కడ రైతులకు మాత్రం నీళ్ల కష్టాలు తప్పడం లేదు ఇక్కడి రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం గిరిజన బిడ్డలకు ఓటు బ్యాంకు గానే చూస్తున్నారు తప్ప, రైతులు పడే ఇబ్బందులను పట్టించుకున్న నాథుడే లేరు.ఇన్ని సంవత్సరాలుగా గుడికి గాని ప్రభుత్వ పాఠశాలలకు గాని రవ్వంత నిధులు మంజూరు చేయలేదు, వేసవికాలం రాకముందే చెరువులు అడుగంటిపోయినాయి. కావున ఇప్పటికైనా గ్రామాలకు చెందిన స్పెషల్ ఆఫీసర్లు మరియు సంబంధిత అధికారులు కానీ, కొండాపూర్ గ్రామ రైతులతోపాటు, ఆయా తండాలకు చెందిన రైతులను ఆదుకోవాలని, రైతుల పక్షాన ఇస్లావత్ చిరంజీవి ప్రభుత్వాన్ని కోరారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం

## - బి ఎల్ వో ను రద్దు చేయాలి

## - నాంపల్లి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత

నాంపల్లి, అక్షిత న్యూస్:

దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మె కార్యక్రమం పురస్కరించుకొని నాంపల్లి మండల కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్స్ స్థానిక తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కనిస వేతనం రూ.26వేలు ఇవ్వాలని




అంగన్వాడి బిల్డింగ్స్ సొంత భవనాలు నిర్మించాలని ఖాళీగా ఉన్న ఏ.డబ్ల్యు.టి.ఎస్ ఏ.డబ్ల్యు.హెచ్.ఎస్ పోస్టులను భర్తీ చేయాలని సీనియార్టీ ప్రకారం సూపర్వైజర్ ప్రమోషన్ ఇవ్వాలని సకాలంలో మాకు రావలసిన టీ.ఏ.డీ.ఏ లు సమ్మె కాలంలో ఆగిపోయిన వేతనం వెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రా%శీ%ట్లిటి, గ్యాస్ కూరగాయల బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సుమతమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శాంత కుమారి ప్రసన్నలత, శాంత కుమారి, సరస్వతి, కవిత, ధనలక్ష్మి, నవనీత,అరుంధతి, నీలమ్మ, పద్మ, లలిత, జయమ్మ , భాగ్యమ్మ, నాగమణి, ఉమాదేవి, విజయ, యాదమ్మ ,భాగ్యమ్మ, స్వరాజ్యం, బుచ్చమ్మ యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కి నగరంలో పునర్వైభవం ఖాయం... తిరుపతి వడ్డే రాజ్...





శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...

శుక్ర వారం రోజు మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి వికారాబాద్ జెడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి లు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కార్యకర్త ల కి నాయకులకి గుర్తింపు నిచ్చే పట్నం మహేందర్ రెడ్డి దంపతులు పార్టీలో చేరడం వల్ల పార్టీ బలోపేతం అవ్వడం తో పాటూ క్షేత్ర స్థాయిలో కార్య కర్తలకి , నాయకులకి ఆత్మ విశ్వాసం నింపి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించడం ఖాయం అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పోషిస్తున్న క్రియాశీలక పాత్రను ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్లా సంజీవరెడ్డి, వీర మల్ల వీరేందర్ గౌడ్, సురేష్ ముదిరాజ్ ,దినేష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించిన ఎస్.ఐ బాలకృష్ణ..



చిన్నకోడూరు ఫిబ్రవరి 16, అక్షిత న్యూస్ :

మండల లైట్ మోటార్ వేకిల్ డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు ఈ రోజు స్థానిక ఎస్.ఐ జి. బాలకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు ఈ సందర్భంగా ఎస్.ఐ బాలకృష్ణ సభ్యులతో చాలా విషయాలపై చర్చించి, అనంతరం డ్రైవింగ్ లో పాటించాల్సిన జాగ్రత్తల పైన పలు సూచనలు చేస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడుపకూడదని అదే విదంగా మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలు కొనితెచుకోవద్దని సూచించారు, ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు రద్దు చేయకుంటే బీజేపీని గద్దె దించడం ఖాయం

## -వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన



చేర్యాల,ఫిబ్రవరి 16 అక్షిత ప్రతినిధి:

కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయకుంటే బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని ఏఐటీయూసీ బీఓసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట్ మావో, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య లు అన్నారు. జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నుండి సినిమా థియేటర్ వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను సవరించారని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, బ్యాంకింగ్, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, విమానయానం, మైనింగ్ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అప్పనంగా అమ్మేసి ఈ దేశ సంపదను కొల్లగొట్టారని విమర్శించారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన కోడులను వెంటనే రద్దుచేసి, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని వెంటనే రద్దుచేసి సమాన పనికి సమాన వేతనం, ప్రతి కార్మికునికి నెలకు 26వేల వేతనాన్ని ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ సదుపాయాలు కల్పించాలన్నారు. లేనిపక్షంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక వర్గం ఆధ్వర్యంలో బీజేపీ ని గద్దె దించి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష కార్మిక సంఘాల నాయకులు ఈరి భూమయ్య, బద్దీపడగ కృష్ణా రెడ్డి, జంగిలి యాదగిరి, ఇప్పకాయల శోభ, కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, రాళ్లబండి నాగరాజు, బండకింది అరుణ్ కుమార్, ఆముదాల రంజిత్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్, కనకయ్య, నర్సిరెడ్డి, యాదగిరి, ఎల్లయ్య, ప్రభాకర్, బాలకిషన్, కుమార్, మల్లేశం, సుదర్శన్, వెంకటేష్,రాళ్లబండి చందు, మరియు సీఐటీయూ, ఎఐటీయూసీ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

## - ప్రతిభ చాటిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు

అందోలు, అక్షిత ప్రతినిధి :

అందోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా ఉపాధ్యాయ బాధ్యతలను నిర్వహించగా ప్రాథమికోన్నత, హైస్కూల్ విద్యార్థులను రెండు విభాగాలుగా విభజించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా చక్కటి వేషధారణలో పాఠశాలకు హాజరై విద్యార్థులకు బోధించారు. కలెక్టర్గా ప్రియాంక పాఠశాలకు వాహనంలో రావడం ఎంతగానో ఆకట్టుకుంది. డిఇఓ గా అస్మినా బేగం,డిప్యూటీ ఇవోగా యశ్వంత్, యంఇఓ గా శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా నాజ్లిన్ బేగం వ్యవహరించారు.పిఇటిలుగా శివకుమార్, అభినయ్, యశ్వంత్, నీరజలు వ్యవహరించగా, ఎన్ సిసి అధికారిగా నిఖిల్ కేడేట్లకు పెరేడ్ నిర్వహించడం విశేషం.తరగతి గదిలో పాఠాలు బోధించుటలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వి.దేవిదాస్ గారు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎ.మాణయ్య, కె.రమేశ్,అబ్దుల్ అజీమ్, వి.బి.శ్రీనివాస్, వి.సాయిలు, యం.కొండల్, నవీన, గీతాకుమారి, సరిత, శ్రీదేవి పాల్గొన్నారు.




# బచ్చన్నపేట మండలంలో మూడు గ్రామాలలో గీతా కార్మికులు ప్రమాదాలకు గురి అయ్యారు....!

## ప్రభుత్వము గీతా కార్మికులను ఆర్థికంగా ఆదుకోవాలి....!!

## గాయపడిన గీత కార్మికులను పరామర్శించిన టి కేజీ కేవిస్ నాయకులు....!!!



జనగామ, అక్షిత ప్రతినిధి:

తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు కిందపడి గాయపడిన వారిని తెలంగాణ కల్లు గీతకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య , జిల్లా కమిటీ సభ్యులు బండపల్లి శంకరయ్య, బైరగొని వెంకటయ్య, బొమ్మెన రాజయ్య, వనమైన వెంకటేష్ గౌడ్లు పరామర్శించారు. బచ్చన్నపేట మండలంలోని బసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పంజాల అంజయ్య, రామ చంద్రపూర్ గ్రామానికి చెందిన నర్మెట కిషన్, నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పాండవుల వెంకటేష్ లు ఇటీవలే తాటిచెట్టు ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న జిల్లా, మండల నాయకులు వారి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ... రోజు రోజుకు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రమాదాలు నివారణకు సేఫ్టీ మోకులు అందించాలని, వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సాయం కింద ఎక్స్ గ్రేయా నెలరోజుల లోపే వారి కుటుంబాలకు అందజేయాలని కోరారు. తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు యాదండ్ల పరంధామ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి కృష్ణమూర్తి, సోషల్ మీడియా కన్వీనర్ పోతుల ఆంజనేయులు, టిసిఎస్ అధ్యక్షులు బాలగోని కనకయ్య, గొల్లపల్లి రవి, పాండవుల కిష్టయ్య, గొల్లపల్లి యాదగిరి, నాసగొని,దయాకర్, నర్మెట కనకయ్య, నేరెళ్ల రమేష్ , ఉత్కం బిక్షపతి, పంజాల కరుణాకర్, పంజాల రాజు, బైరి శ్రీహరి, పోతుగంటి తిరుపతి , పోతుగంటి సత్యం, ఉత్కం నరసింహులు, నాసగోని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రథ సప్తమి వేడుకలో ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి

రథసప్తమి పండుగ సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో పతంజలి యోగ సాధకులచే నిర్వహించిన రథ సప్తమి వేడుకల్లో ముఖ్య అతిథి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – బిఎల్ఆర్ పాల్గొన్నారు. ఆయన సమక్షంలో 30 మంది యోగ సాధకులచే సూర్య నమస్కారాలు చేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# కామారెడ్డి డాక్టర్లపై సస్పెన్షన్ ఎత్తివేసిన ప్రభుత్వం

కామారెడ్డి అక్షిత ప్రతినిధి:

దవాఖానలో ఐసీయూలో రోగిని ఎలుకలు కొరికిన ఘటనకు సంబంధించి ఇద్దరు డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్పై సస్పెన్షన్ను ప్రభుత్వం ఎత్తివేసింది. ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఎలుకలు కరిచిన ఘటనలో ఈ నెల 11న అసోసియేట్ ప్రొఫెసర్ వసంత్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కావ్య, నర్సింగ్ ఆఫీసర్ మంజులను సస్పెండ్ చేస్తూ డీఎంఈ త్రివేణి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనపై విచారణకు త్రిసభ్య కమిటీని నియమించారు. మరోవైపు ప్రభుత్వ నిర్ణయంపై వైద్య సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ నెల 12న టీచింగ్



హాస్పిటల్స్, జిల్లా దవాఖానాలు, టీవీవీపీ పరిధిలో పనిచేస్తున్న వైద్యులు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలిపారు. ఘటన జరిగిన సమయంలో హైదరాబాద్లోని గాంధీ మెడికల్ కాలేజీలో ఎగ్జామినర్గా విధులు నిర్వహించిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సంపత్పై చర్యలు తీసుకోవడంపై మండిపడ్డారు. రోగికి ఎలుక కరిస్తే శానిటేషన్ ఏజెన్సీ బాధ్యత వహించాల్సి ఉంటుందని, వైద్యసిబ్బంది ఎలా బాధ్యులు అవుతారని నిలదీశారు. తాజాగా కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు అసోసియేట్ ప్రొఫెసర్ వసంత్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కావ్య, నర్సింగ్ ఆఫీసర్ మంజులపై విధించిన సస్పెన్షన్ను ఎత్తివేస్తున్నట్లు డీఎంఈ త్రివేణి ఉత్తర్వులు జారీ చేశారు.

# అమ్మవారి పేట జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయండి

### బల్దియా ఇన్చార్జి కమిషనర్ రాధిక గుప్తా



**వరంగల్, అక్షిత బ్యూరో**

అమ్మవారిపేట జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయాలని బల్దియా ఇన్చార్జ్ కమిషనర్ రాధిక గుప్తా ఆదేశించారు. బల్దియా పరిధి 44 వ డివిజన్ అమ్మవారిపేట లోని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఈనెల 21 నుండి జాతర జరగనున్న నేపద్యం లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చేయాల్సిన ఏర్పాట్ల కోసం శుక్రవారం హన్మకొండ అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, బల్దియా ఉన్నతాధికారులు, హన్మకొండ జిల్లా అధికార యంత్రాంగం తో కలిసి పాల్గొన్న ఇంచార్జీ కమీషనర్ సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు ఉండాలని, శానిటేషన్ తో పాటు త్రాగు నీటి వసతి కల్పించాలని, లైటింగ్ ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఈ సందర్భం గా స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఇంచార్జీ కమీషనర్ కు అందజేయాల్సిన సౌకర్యాలను గురించి తెలియజేస్తూ జాతర జరుగు ప్రాంతంలో స్టోన్ క్రషింగ్ యూనిట్ ఉందని, జాతర జరిగే సమయంలో భక్తులకు ఇబ్బంది కలుగకుండా క్రషింగ్ జాతర జరిగే వరకు నిలుపుదల చేయాలని, అమ్మవారి పేట మీదు గా తిమ్మాపూర్ వరకు బస్సులు నడిపించాలని కోరగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇంచార్జీ కమీషనర్ మాట్లాడుతూ పోలీస్, ఐ సి డి ఎస్ శాఖ ల చే కంట్రోల్ రూం లు ఏర్పాటు చేయడం తో పాటు పోలీస్ శాఖ వారు రోప్ పార్టీ నీ అందుబాటులో ఉండేలా చూడాలని, మొబైల్ టాయిలెట్ వాహనాలను భక్తుల సౌకర్యార్థం అందుబాటు లో ఉంచాలని, జాతర పూర్తయ్యే వరకు పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉండేలా చూస్తూ డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాలని, గుట్ట పై గల శివుణ్ణి. దర్శించుకోవడానికి భక్తులు వెళ్ళే అవకాశం ఉందని ఇందుకోసం రాత్రి వేళ కుడా దర్శించు కోవడం కోసం తగినంత లైటింగ్ ఏర్పాటు ఉండాలని, ఈ నెల 18 లోగా జాతరకు పూర్తి ఏర్పాట్లు చేయాలని, స్థానిక శాసన సభ్యులు, ఉన్నతాధికారులు, ఆలయ అధికారులు, ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులతో సంయుక్తం గా సమావేశం ఏర్పాటు చేసి ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే చర్చించి నిర్ణయాలు తీసుకొని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భం గా ఇంచార్జీ కమీషనర్ తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, బల్దియా అదనపు కమిషన్ అనిసుర్ రషీద్, ఆర్ డి ఓ రమేష్ , సి ఎం హెచ్ ఓ డా.రాజేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఖాజీపేట తహశీల్దార్ బావు సింగ్, ఈ ఈ సంజయ్ కుమార్, డి ఈ సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో బి.సి కులగణన కోసం తీర్మానం...! జిల్లా ఓబీసీ వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్....!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన కోసం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టడం హర్షించ్చదగ్గ విషయమని జనగామ జిల్లా ఓబీసీ వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ అన్నారు. అనంతరం మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సర్వే దేశంలో సామాజిక, ఆర్థిక మార్పుకు పునాది జనాభా ప్రకారం సంపద పంచాలిఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు క్యాబినెట్లో సమగ్రంగా చర్చించి నిర్ణయం తీసుకున్నారు. అనిరాష్ట్రంలోని వర్గాల వారి సమాచారాన్ని ఇంటింటి సర్వే ద్వారా పూర్తి చేస్తారు.ఇది మనం భారతదేశ చరిత్రలోనే గొప్పది. సంపద రాజకీయం విద్య అధికారం కొన్నిచోట్ల మాత్రమే కేంద్రీకృతమై ఉంది. ఇది అందరికీ సమానంగా పంచపడాలి అని తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికలపై సమీక్ష

### –ఖమ్మం నియోజక వర్గ నివేదిక అందజేసిన నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

గాంధీ భవనంలో డిసిసి సిసిసి అధ్యక్షులతో శుక్రవారం ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జి దీపదాస్ మున్షీ పార్లమెంట్ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ రోహిత్ చౌదరి, ఎఐసిసి తెలంగాణ ఇన్చార్జ్ దీపాదస్ మున్షీ లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ జిల్లాలో జరుగుతున్న రాజకీయ అంశాలను వారికి వివరించారు. అందులో భాగంగా పార్టీలో ఎప్పటినుండో నిస్వార్థంగా సేవ చేస్తున్న నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి కొంత సమయం ఇవ్వాలని ఎప్పటినుంచో పార్టీలో ఉన్న వారికి అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. అంతేకాకుండా రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా నుండి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు.



# ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకు బిగ్ షాక్

### –ఇక గులాబీ నీడన నిలువలేం
### –ఖమ్మంలో మూకుమ్మడిగా నేతల రాజీనామా బాట
### –ఓటమి చెందినా తీరు మార్చుకోనందుకే
### –పార్లమెంట్ ఎన్నికల ముంగిట భారీ కుదుపు





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీ కు బిగ్ షాక్ తగిలింది. పార్లమెంట్ ఎన్నికల ముంగిట ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున నాయకులు రాజీనామా బాట పట్టారు. సీనియర్ నాయకుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ నేతృత్వంలోని ఆయన మిత్ర బృందం బీఆర్ఎస్ పార్టీని వీడారు. అసెంబ్లీ ఎన్నికలు ఆ తర్వాత పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలు అగ్ర నేతల వ్యవహార శైలి కారణంగానే తాము పార్టీని వీడిపోతున్నట్లు నాయకులు ప్రకటించారు. కమ్మ రెడ్డి కాపు వైశ్య మాదిగ మాల తదితర అన్ని సామాజిక వర్గాలకు చెందిన ఓసీ బీసీ మైనారిటీ ఎస్సీ ఎస్టీ క్రిస్టియన్ నాయకులు పార్టీని వీడారు. కుల మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున నాయకులు మూకుమ్మడిగా రాజీనామా చేసి భవిష్యత్ లో ఖమ్మం సమగ్రాభివృద్ధికి కృషి చేసే వారికే తమ మద్దతు ప్రకటించనున్నామని వెల్లడించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

#### కారణాలివే

ఎన్నో ఏళ్లుగా ఉద్యమ పార్టీగా ప్రజలకు పరిచయం ఉన్న టీఆర్ఎస్ పార్టీని భారత రాష్ట్ర సమితి పేరుతో బీఆర్ఎస్ గా మార్చిన కారణంగా పార్టీ ఉద్యమ స్వరూపం పూర్తిగా మారిపోయింది. జాతీయ పార్టీగా మార్పు చేసినప్పటికీ అందుకు తగిన కార్యాచరణను జాతీయ స్థాయిలో నిర్వహించ లేకపోవడం వల్ల రాష్ట్రంలో పార్టీ పునాదులే దెబ్బతిన్నాయి. ఈ పరిణామంతో ప్రజల విశ్వాసం కోల్పోయాము. చివరికి వారి నుంచి వ్యతిరేకతను మూటగట్టుకుని అధికారం కోల్పోయామన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజా సమస్యలను ఆకళింపు చేసుకోవడానికి వంద రోజుల గడువు ఇవ్వాలనేది మన పార్టీ సిద్ధాంతమే. అయితే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మూడో రోజు నుంచే విమర్శించడం ప్రారంభించాము. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమైన వ్యవహారంగా మేం భావిస్తున్నాము. దీని వల్ల ప్రజల్లో మన పార్టీ మరింత పలుచన అయింది. అలాగే ప్రజాస్వామ్యయుతంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆర్నెల్లలో కూలుస్తామని చేసిన వ్యాఖ్యలు కూడా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైన చర్యగా భావించక తప్పదు. నాడు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అన్న ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూల్చిన నాదెండ్ల భాస్కర్ రావు చరిత్ర హీనుడిగా మిగిలిన సందర్భాన్ని మర్చిపోయి ప్రవర్తించడం విచారకరం. కృష్ణా జలాలు ఖమ్మం జిల్లాతో పాటు పక్కనే ఉన్న నల్గొండ జిల్లా రైతుల పంట పొలాలకు ఎన్నో దశాబ్దాలుగా జీవం పోస్తున్నాయి. ఈ జలాల వినియోగం విషయంలో పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాన్ని కాపాడేవిధంగా మీరు తీసుకున్న చర్యలు తెలంగాణ ప్రజల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు రావడానికి కారణమైంది. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అధికారంలో ఉన్న మన పార్టీ కృష్ణా జలాల విషయంలో సరైన వైఖరిని అవలంభించకపోవడం శోచనీయమన్నారు. ఈ కారణాలతో పార్టీ జనంలో విమర్శల పాలవ్వడాన్ని మేము జీర్ణించుకోలేకపోతున్నాం. అందువల్లే ఖమ్మం నగరంలో కీలక విభాగాల నాయకులుగా ఉన్న మేము పార్టీ సాధారణ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాము. అంటూ నాయకులు ప్రకటించారు.

#### ఎన్టీఆర్ ను విమర్శిస్తారా..?

బడుగు బలహీనుల అభివృద్ధి కాముకుడు నందమూరి తారక రామారావు. తాడిత పీడిత వర్గాల బాంధవుడు ఆయన రెండు రూపాయలకే కిలో బియ్యం చేతికిచ్చి ఆపన్నుల కడుపు నింపిన ఆపద్బాంధవుడు. మండల వ్యవస్థను తీసుకొచ్చి పరిపాలనా వికేంద్రీకరణకు మూలాలు చూపిన సిసలైన పాలకుడు. ఇవన్నీ వెరసి కుల మత వర్గ వర్ణాలకు అతీతంగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో నిలుపుకున్న తెలుగు రాముడు నందమూరి తారక రామారావు. అలాంటి మహోన్నత వ్యక్తిని విమర్శిస్తారా..?అందరి బంధువైన ఆ మహానేతను అగౌరవ పరుస్తారా..?సినీ వినీలాకాశ వెండి తెరపై వెలుగులు చిమ్మి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ ను అవమానించే సాహసం మీకెక్కడిది..?అలాగే ఆ మహానేత రాజకీయ వారసత్వాన్ని పునికిపుచ్చుకుని రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దిన చంద్రబాబు నాయుడుపైనా విమర్శనాస్త్రాలు సంధిస్తారా..? రాజకీయ కుట్రలతో 52 రోజుల పాటు జైలులో మగ్గించినా మచ్చలేని చంద్రుడిలా తిరిగొచ్చిన బాబునీ మీరు విమర్శిస్తారా..? అసలు ఆ ఇద్దరినీ విమర్శించే ముందు మీ స్థాయినీ, మీ స్తోమతను ఒక్కసారి వెనుదిరిగి చూసుకోరా..?"ఇది ఎవరి ఆవేదనో గ్రహించారా..? తెలుగు నేలకు ప్రపంచ ఖ్యాతిని తెచ్చిన తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ని విమర్శించిన తెలంగాణ తండ్రీ కొడుకులు కేసీఆర్ కేటీఆర్ లను ఉద్దేశించి గులాబీ పార్టీ నేతలే వెళ్లగక్కిన ఆక్రోశం ఇది. అలాగే నేటి తెలుగు తేజం చంద్రబాబును విమర్శించే నైతికత వారికెక్కడిదని ప్రశిస్తున్నారు. ఈ ఫలితంగానే తాము టీఆర్ఎస్ పార్టీలో ఇక ఇమడలేమని తెగేసి చెబుతున్నారు. గులాబీ పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. తాము ఎవరి ప్రలోభాలకో లొంగి గులాబీ గూడుని వీడటం లేదని కేసీఆర్ కేటీఆర్ లు తమ స్థాయికి మించి అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నందుకే తమ మనోభావాలు దెబ్బతిన్నాయని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఖమ్మం సమగ్రాభివృద్ధికి పాటు పడే వారికే తమ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని భావిస్తున్నట్లు పేర్కొంటున్నారు.

#### పులిపాటి నేతృత్వంలో

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావుకి అత్యంత సన్నిహితుడు ఆయన. చూడగానే పేరు పెట్టి పిలుస్తూ ఆప్యాయంగా సంభోధించే చనువున్న నాయకుడు. పార్టీ స్థాపించిన నాటి నుంచి ఎన్టీఆర్ కి వెన్నంటే ఉండే అతి కొద్ది మంది వ్యక్తుల్లో ఆయన కూడా ఒకరు. తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర తెలుగు విద్యార్థి కన్వీనర్ గా ఖమ్మం జిల్లా తెలుగు యువత ప్రెసిడెంట్ గా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శిగా పని చేశారు. ఎన్టీఆర్ గండిపేటలో శిబిరం నడిపిన సమయంలో వ్యక్తిగత ఆంతరంగికుడిగా కూడా విధులు నిర్వర్తించారు. అలాగే ఆ తర్వాత చంద్రబాబు నాయుడికి కూడా వ్యక్తిగత కార్యదర్శిగా పని చేశారాయన. ఆ నేత మరెవరో కాదు. డాక్టర్ పులిపాటి ప్రసాద్. మహానేతల వద్ద కీలక పదవుల్లో ఒదిగి పని చేసి కూడా నేడు పదవులకు దూరంగా ఉంటూ గులాబీ పార్టీలో కొనసాగారు. నిన్న మొన్నటి వరకు ఎంతో వినమ్రంగా పార్టీలో పని చేసిన ఆయన తనకు రాజకీయ గురువైన ఎన్టీఆర్ ను గౌరవించని పార్టీలో మనుగడ సాగించడం కష్టమని నిర్ణయించుకున్నారు. దైవ సమానుడిలా పూజించిన ఎన్టీఆర్ ను అవమానించిన గులాబీ పార్టీని వీడటమే సరైన విధానమని తలచారు. టీఆర్ఎస్ పార్టీ నుంచి వైదొలిగేందుకు సిద్ధపడిన డాక్టర్ పులిపాటి ప్రసాద్ నిర్ణయానికి మద్దతు పలుకుతూ ఆయన మిత్ర బృందంలో మరో 3 వందల మంది గులాబీ పార్టీని వీడారు. రాజకీయ గురువుగా భావించి అభిమానించే మహానేత నందమూరిని కించపరిచే పార్టీలో ఇక ఇమడలేనని నిర్ణయించుకున్న పులిపాటి నిర్ణయానికి వెన్నుదన్నుగా నిలుస్తూ కుల మత వర్గ వర్ణాలకు అతీతంగా 3 వందల మంది ఆయన వెంట టీఆర్ఎస్ పార్టీని వీడారు. డాక్టర్ పులిపాటి ప్రసాద్ తో పాటు వంటికొమ్ము శ్రీనివాసరెడ్డి మందదపు వెంకటేశ్వరరావు కంచర్ల దయాకర్ పీరునాయక్ సింగ్ శ్రీనివాసరావు మాసెట్టి వరప్రసాద్ రావు కాయల రాఘవయ్య గౌడ్ ఎండీ. ఖయూమ్ తొట్టి ఉపేందరమ్మ బండారి నాగేశ్వరరావు కుమ్మరి వెంకటేశ్వర్లు జమలాపురం రామకృష్ణ వల్లూరి తిరుపతిరావు పీరునాయక్ సింగ్ శ్రీనివాసరావు మాసెట్టి వరప్రసాద్ రావు కాయల రాఘవయ్య గౌడ్ ఎండీ. ఖయూమ్ తొట్టి ఉపేందరమ్మ బండారి నాగేశ్వరరావు కుమ్మరి వెంకటేశ్వర్లు జమలాపురం రామకృష్ణ గోళ్ళ రాధాకృష్ణ వరదా నర్సింహారావు తదితరులు బీఆర్ఎస్ పార్టీ వీడిన ప్రముఖుల్లో ఉన్నారు. ఈ పరిణామ నేపథ్యంలో జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై ఈ ప్రభావం ఉండబోతుందన్న ప్రచారం సాగుతోంది. వంచనకు లోనై మనోభావాలు దెబ్బతీసుకొని తాము టీఆర్ఎస్ పార్టీలో కొనసాగలేమని చెబుతున్న పులిపాటి ప్రసాద్ ప్రస్తుతానికి తాము ఎలాంటి రాజకీయ పార్టీని ఆశ్రయించబోమని స్పష్టం చేశారు. స్వతహాగా స్వయం కృషిని నమ్ముకున్న తనకు రాజకీయ పార్టీల అండదండలు అవసరం లేదన్నారు. రానున్న రోజుల్లో ఖమ్మం నగరంతో పాటు జిల్లాను సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించే అభివృద్ధి కాముకులకు తాము వెన్నుదన్నుగా నిలుస్తామని డాక్టర్ పులిపాటి ప్రకటించారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు నశించాలి

**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ అవ్వంబిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా మాడుగుల పల్లి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు,ఐ ఎన్ టి సి, టిఆర్ఎస్ వి కే సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తు నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చింది దీని కారణంగా కార్మికులకు సంఘాలు పెట్టుకునే హక్కు కంపెనీలలో 8 గంటలు పని చేసే హక్కు హరించిపోతున్నాయి. దీనితో కార్మికులపై పని భారం పడుతుంది అలాగే అంగన్వాడి, మధ్యాహ్న భోజనం ,ఆశ ,గ్రామపంచాయతీ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా వారితో వెట్టి చాకిరి చేయించుకుంటుంది. వారిని వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి , అలాగే కనీస వేతన చట్టం అమలు చేయాలి అని అన్నారు. ఇంకో వైపు దేశవ్యాప్తంగా రైతులు గత సంవత్సరం ఒక సంవత్సర కాలం పాటు మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించారు ఆరోజు రాతపూర్వకంగా మాట ఇవ్వమని అడిగితే ఇవ్వకుండా తాత్కాలికంగా చట్టాలను నిలిపి




వేస్తున్నాను అని చెప్పి ఈరోజు మళ్లీ ఆ చట్టాలపై బిల్లు తీసుకువచ్చే పని చేస్తున్నాడు దానికి వ్యతిరేకంగా ఢిల్లీ నడిబొడ్డులో రైతులు ధర్నా చేయటానికి వస్తుంటే వారి ధర్నాన్ని విచ్ఛిన్నం చేయటం కోసం రోడ్డుపై మేకులు కొట్టడం భాష్పవాయువు ఉపయోగించడం చేయడం జరిగింది. ఇలాంటి దుర్మార్గపు పరిపాలన మాకు వద్దు అని చెప్పి కార్మిక కర్షకులు ఐక్యమై ఈరోజు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పటానికి ముందుకు వస్తున్నారు ఇదే చైతన్యం తోటి ఈ మతతత్వ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు పుల్లెంల శ్రీకర్, సామ వెంకన్న, వేణు, శీను, ఖమ్మంపాటి పరుశురాములు, గోవర్ధన్ అమ్మ,ఆశ వర్కర్లు మనెమ్మ ,కోటమ్మ, సరిత, గ్రామపంచాయతీ మండల అధ్యక్షుడు కొండేటి నరసయ్య, లక్ష్మీనరసు, రవి, రాజశేఖర్ రెడ్డి ,యాదమ్మ, లక్ష్మి మధ్యాహ్న భోజనం కార్మికురాలు లక్ష్మి, పుల్లెంల రాజు , ఐ ఎన్ టి సి , టిఆర్ఎస్ వి కే, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని అధిగమించాలి....!

### జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య.....!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం నాడు, విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని అధిగమించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. జిల్లాలోని స్టేషన్ రోడ్డులో గల ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. సిలబస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన ఉండాలని, టీచర్లకు సూచించారు. ప్రతి సబ్జెక్టుల్లోని పలు అంశాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. అనంతరం జిల్లాలోని ధర్మకాంచలో ఉన్న పీహెచ్ సీని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ మేరకు ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. పేషంట్ లకు ఇబ్బంది కలగకుండా ఆసుపత్రి సిబ్బంది విధిగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీ సెక్షన్ లను తగ్గించాలన్నారు. నార్మల్ డెలివరీలు ప్రోత్సహించి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందికి మెమోలు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ వో శ్రీదేవి, డీఈఓ రాము, సిబ్బంది, టీచర్లు, విద్యార్థినీవిద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# కదం తొక్కిన కార్మిక లోకం

## సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు

## కేంద్రం తీరును ఎండగట్టిన కార్మిక సంఘాల నేతలు



**కోడంగల్, అక్షిత ప్రతినిధి :**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోడీ సర్కార్ అవలంబిస్తున్న ప్రజా,కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కొడంగల్ నియోజకవర్గంలోని చేపట్టిన బంద్ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని స్థానిక సిఐటియు వ్యవస్థాపక కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణములోని నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి చౌరస్తా వద్ద రోడ్లపై బైఠాయించి రాస్తారోకోలు నిర్వహించారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాలను కార్మిక సంఘాలు ప్రతినిధులు ఎండగట్టారు. గత పది సంవత్సరాలు బిజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక,మతతత్వం, విధానాలను ఫలితంగా ప్రజలు జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య పెరుగుతుందన్నారు చారిత్రాత్మక రైతాంగ పోరాటం ఫలితంగా మూడు చట్టాలను రద్దు చేస్తూ హామీ నిచ్చిందన్నారు. కానీ నేటికీ అమలు చేయకుండా వ్యవసాయ రంగానికి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకుంటుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమాల్లో కార్మికులు ప్రజలు ప్రతినిధులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల పై అవగాహన ప్రేరణ

**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:**



పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల పై శుక్రవారము నాడు అవగాహన ప్రేరణ కార్యక్రమం మండల విద్యాధికారి వెంక రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి శ్రీ సుషీంధర్ రావు ప్రముఖ పర్సనాలిటీ డెవలప్మెంట్ మోటివేటర్ లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ,ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.

# జనగామ జిల్లాలో జోరుగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నికలు.....

## బచ్చన్నపేట మండలంలో రోజుకు

## మూడు గ్రామాల వారీగా కమిటీలు...


## తమ్మడపల్లె ఏకగ్రీవం..పోచన్నపేటలో ముగ్గురు మధ్య పోటీ...

## పోచన్నపేట గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కిరెడ్డి శ్రీధర్...

## తమ్మడపల్లె గ్రామ శాఖ అధ్యక్షుడిగా దాసరి శ్రీనివాస్ రెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని. తమ్మడపల్లి.పోచన్నపేట. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల నూతన కమిటీలు ఎన్నుకున్నట్లుగా మండల సమన్వయ కమిటీ నాయకులు తెలిపారు . తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా దాసరి శ్రీనివాస్ రెడ్డి , ఉపాధ్యక్షులుగా దొమ్మాట శ్రీను , బోడిగం లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పయ్యావుల రాజు , కార్యదర్శి గా కుడుదుల సిద్దయ్య, కాంసాని మధుసూదన్ రెడ్డి , , కోశాధికారి గా కొమ్ము సిద్దయ్య , మహిళా గ్రామశాఖ అధ్యక్షురాలుగా పిల్లి సువర్ణ, ఉపాధ్యక్షురాలుగా శ్రీలత , ప్రధాన కార్యదర్శిగా కంసాని మౌనిక , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దొమ్మాట చందు , ఉపాధ్యక్షులుగా అబ్బసాని లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మోత్కూరి మహేష్ , లను ఎన్నుకున్నారు.అదేవిధంగా. పోచన్నపేట నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా. అక్కిరెడ్డి శ్రీధర్. ఉపాధ్యక్షులుగా. నర్సింగ ఎల్లేష్. నర్మెట్ట బాలరాజు. దత్తారపు. లాజర్. ప్రధాన కార్యదర్శిగా. అవధూత ఉమేష్. సహాయ కార్యదర్శిగా. చొప్పరి కొమురయ్య. సంగమల్ల మల్లేష్.కోశాధికారిగా. రేణిగుంట గణేష్. మహిళా అధ్యక్షురాలుగా. చింతపండు రాణి లను ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి మండల సమన్వయ కమిటీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మెజార్టీతో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో.మండల సమన్వయ కమిటీ సభ్యులు అల్వాల ఎల్లయ్య, నూకల బాల్రెడ్డి, బండ కింది హరిబాబు, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, ఈదులకంటి వెంకట్ రెడ్డి, ఎండి మసూద్, బొమ్మెర్ల వేణు వందన, అరగొండ పరుశురాములు, రామిని మదన్మోహన్, బంధారం క్రాంతి కుమార్, నాయకులు. కంసాని. తిరుమల్ రెడ్డి, మేకల ఉపేందర్ రెడ్డి, చింతపండు రాణి అంజయ్య ,ఈర్ల శివరాములు, మట్టి బాలరాజు, రాజిరెడ్డి, మేకల రాజు, అవధూత చంద్రయ్య , నరసమ్మ, మేకల ఉపేందర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, రాజు, తమ్మడపల్లి, పోచన్నపేట, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రామ్ జీవిత బీమా తో ధీమా..

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డివో చంద్రకళ



**అందోలు, అక్షిత ప్రతినిధి :**

శ్రీరామ్ జీవిత బీమా తో ధీమాగా ఉండాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డివో చంద్రకళ అన్నారు.శుక్రవారం సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గ మండల పరిధిలోని పోసానిపేట గ్రామానికి చెందిన గాండ్ల రఘుపతి అందోల్ (బ్రాంచ్) అవుట్ లేట్ లో శ్రీరామ్ లైఫ్ అష్యూడ్ ఇన్కమ్ పాలసీ తీసుకొని మూడు నెలల కాలవ్యవధిలోనే పాలసీదారుడు ప్రమాదవశత్తు మృతి చెందాడు. పాలసీదారుని కుమారుడు నామిని గాండ్ల శ్రీకాంత్ కు రూ. 7,62,000 చెల్లించడం జరిగింది. అందోల్ ఏరియా ఇన్చార్జ్ కే.రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా జీవిత బీమా చేసుకొని కుటుంబానికి ఆర్థిక భద్రత మరియు ఆర్థిక పొదుపు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డివో చంద్రకళ ఏజెంట్స్ విజయ్ మరియు బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు జోగిపేటలో మంత్రి దామోదర్ పర్యటన

**అందోలు, అక్షిత ప్రతినిధి:**



రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో పర్యటించనున్నారు. శనివారం మధ్యాహ్నం 1 గంటలకు పట్టణములోని శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్ హాల్లో పట్టణములోని వివిధ కుల సంఘాలతో మరియు వ్యాపారస్తులతో పట్టణ అభివృద్ధి కోసం ముఖాముఖి కార్యక్రమములో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం ద్వారా జోగిపేట మున్సిపాలిటీ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలపై పట్టణ ప్రజలతో మంత్రి నేరుగా మాట్లాడి తెలుసుకొనున్నారు. కావున పట్టణ వివిధ కుల సంఘాలు మరియు వ్యాపారస్తులు ఈ కార్యక్రమములో పాల్గొనాలని పట్టణ కాంగ్రెస్ నాయకులు కోరారు.

# స్కూల్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల బాపునగర్ కాలనీలో సేయింట్ అవియార్ స్కూల్ వారు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం స్కూల్ యాజమాన్యం కార్పొరేటర్ ని శాలువాతో సత్కరించి పూలభూకే ఇచ్చి స్వాగతం పలికారుఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో కనబరచిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయని, టెక్నికల్ గా అభివృద్ధి చెందుతున్న దశలో ఉన్న ఈ తరానికి విద్యతోపాటు ఎన్నో రకాలైన ఆసక్తికర నైపుణ్యతలను తెలియపరచడానికి ఇలాంటి సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాంలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని తెలిసిన విషయం కాబట్టి విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు, పాటలు, వివిధ రకాలైన వాటిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులపై దృష్టి సారించి వారికి సహకరిస్తూ భవిష్యత్ తరాలకు వారి సహాయ సహకారాలను అందించే విధంగా తయారు చేయవలసిందిగా ఆకాంక్షించారు. ప్రత్యేకంగా విద్యార్థి , విద్యార్థినులు ఉన్నతమైన చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎస్. రాజలక్ష్మి, చైర్ పర్సన్ సెయింట్ అవియర్ రాజు, బాపునగర్ కాలనీ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజు, ప్రశాంతి నగర్ కాలనీ ప్రెసిడెంట్ యాదయ్య, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, అశోక్, ప్రభాకర్ రెడ్డి, నర్సింహా, మహేష్ చారీ, నయీమ్, యూసుఫ్, ముంతాజ్ బేగం మరియు స్కూల్ స్టాఫ్, విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొని ఇద్దరు మృతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**





కారు ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి సుమారు 11గంటలకు జరిగింది. మృతుల కుటుంబ సభ్యులు టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం శాంతినగర్ చెందిన రుద్రాక్ష రాంబాబు (38) కడప జిల్లా పులివెందులకు చెందిన మద్దెల శ్రీను (26)నార్కెట్ పల్లి – అద్దంకి రాష్ట్ర రహదారి నందిపాడు బైపాస్ వద్ద గల నవనీత వైన్స్ పర్మినెంట్ రూమ్ లో సప్లయర్లుగా పనిచేస్తున్నారని రాంబాబు, శ్రీను గురువారం రాత్రి విధులు ముగించుకొని బైక్ పై ఇంటికి వెళుతుండగా హైదరాబాదు నుంచి గుంటూరు వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు రాంబాబుకు భార్య విజయలక్ష్మి. ఇద్దరు పిల్లలు ఉన్నారు. శ్రీను కుటుంబ సభ్యుల వివరాలు తెలియ రాలేదు. ప్రస్తుతం అతను పట్టణంలోని సుందర్ నగర్లో నివాసం ఉంటూ పని చేస్తున్నాడని తెలిసింది. సంఘటన స్థలానికి టూ టౌన్ పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టెమ్ నిర్వహించారు. శీను మృతదేహన్ని మార్చురిలో భద్రాపర్చారు.



# ప్రభుత్వ స్థలలలో కబ్జాలకు పాల్పడితే సహించేది లేదు..

## దళారుల మాటలు నమ్మి ప్రజలు. ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసి మోసపోవద్దు..

## ప్రభుత్వ స్థలలలో నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు కేసులు.ఎఫ్ఐఆర్ నమోదు చేస్తాం..

## దుండిగల్.గండి మైసమ్మ మండల తాసిల్దార్ సయ్యద్ మతిన్..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో దొమ్మర పోచంపల్లి. గండి మైసమ్మ సాయి పూజ కాలనీ చంద్రశేఖర్ రెడ్డి నగర్ దుండిగల్. దుండిగల్ తండా 2 గాగిలాపూర్ బోరంపేట్ మల్లంపేట్ బహదూర్ పల్లి దూలపల్లి కొంపల్లి. గ్రామాల పరిధిలో ఉన్నటువంటి. ప్రభుత్వ స్థలాలలో కబ్జాలకు పాల్పడి నిర్మాణాలు చేపట్టిన. సహించేది లేదు ఇంతటి వారినైనా చట్టపరమైన కేసులు నమోదు చేస్తాం. ఏకంగా ఎఫ్ఐఆర్ చేయడమే కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ భూములు కాపాడటమే తమ లక్ష్యం అని అన్నారు. మండల తాసిల్దార్ సయ్యద్ మతిన్. మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలలో కబ్జాలు నిర్మాణాలు చేపట్టిన. ఎక్కడైనా స్థానికులు సమాచారం మాకు అందించినా పరిశీలన చేసి వెంటనే చర్యలు చేపడతామని ప్రకటనలో గండి మైసమ్మ మండల తాసిల్దార్ సయ్యద్ మతిన్ తెలిపారు..

# గురుకుల కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా కలుకూరి సునీత నియామకం

- ప్రతిభ ఉంటే చాలు.....అడ్డురాని పేదరికం
- జయించి ఉద్యోగం సాధింపు
- సంతోషం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలిపిన గ్రామస్తులు, మిత్రులు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



ప్రతిభ ఉంటే చాలు, పేదరికం అడ్డు లేకుండా ఏదైనా సాధించవచ్చని చాటిచెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, లక్ష్మాపురం గ్రామానికి చెందిన కలుకూరి సునీత గురుకుల కళాశాలలో పిజికల్ డైరెక్టర్ గా ఉద్యోగం సాధించారు.తల్లి తండ్రులు రోజు వారి కూలీలు, కటిక పేదరికం, రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబ పరిస్థితి, కాయకష్టం చేసి కూతురును చదివించారు. పేదరికం లో పుట్టి, చదవడానికి అవకాశమే లేని పరిస్థితుల మధ్యన విద్యాబ్యాసం మొత్తం ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో చదివి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో డిగ్రీ పూర్తి చేసుకొని, విశ్వవిఖ్యాతి పేరుగాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం లో పీజీ మొదటి స్థానంలో పూర్తి చేశారు. పోటీ ప్రపంచాన్ని తట్టుకొని, ఒకపక్క పేదరికం, మరో పక్కన కుటుంబాన్ని, చంటిబిడ్డను పోషిస్తూ, పార్ట్ టైం ఉద్యోగాలు చేసుకుంటూ కుటుంబానికి భారం కాకుండా తనకు తానే ఒక ప్రేరణగా పేదరికాన్ని ఎదుర్కొని చదువుకు పేదరికం అడ్డుకాదని, ప్రతిభ ఉంటే చాలు అని నిరూపించారు. అలాంటి వ్యక్తి గురుకుల కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా నియామక పత్రం అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, సునీత కి గ్రామస్తులు, మిత్రులు అభినందనలు తెలియజేశారు.

# బంద్ సక్సెస్

## మోడీని గద్దె దించేవరకు పోరు

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామపక్ష రైతు, కాంగ్రెస్ కిసాన్ సెల్, ఐఎన్టీయుసి, సీఐటీయూ, ఎఐటీయుసి, టిఎన్టీయుసిలు శుక్రవారం చేపట్టిన దేశ వ్యాప్త గ్రామీణ బంద్ లో భాగంగా మిర్యాలగూడలో శుక్రవారం సంపూర్ణంగా జరిగింది. పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక సీపీఐ, సిపిఎం కార్మిక, రైతుసంఘాలతో ఆర్డీఓ ఆఫీస్ వద్ద సిఐటియూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పదేళ్ల కాలంలో ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అమలుచేసి సంక్షేమానికి తూట్లు పొడిచారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి ప్రజల సంపదను ధారాదత్తం చేసారని ఆరోపించారు. ప్రధానంగా రైతు, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. హక్కుల సాధన, చట్టాల పరిరక్షణ కోసం రైతులు కార్మికులు పోరాటాలు చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ దేశ రాజధానిలో రైతులు ఆందోళన చేసేందుకు సిద్ధమైతే రైతులు ఢిల్లీకి రాకుండా సరిహద్దుల్లో అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఎక్కడికక్కడే రైతులను నిర్బంధించి అడ్డుకుంటున్నారని ఇది ప్రజాసామానికి గొడ్డలిపెట్టన్నారు. కార్మికుల హక్కులను కాల రాసేందుకు కేంద్ర ప్రభుత్వం నాలుగు కొత్త చట్టాలు తీసుకొస్తుందని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతన అమలు చేయాలని సంక్షేమ పథకాలు వర్తించేలా చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలన్నారు. ఢిల్లీ ఉద్యమంలో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలన్నారు. ఉద్యమంలో చనిపోయిన రైతుల కుటుంబాలను పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. బంద్ ను రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున అన్ని కార్మిక, రైతు సంఘాలు సమ్మెలో పాల్గొని జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ శేఖర్ రెడ్డి, ఐఎన్టీయుసి పట్టణ అధ్యక్షుడు చాంద్ పాషా, సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఎండి.సయిద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఎండి సయీద్, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు అంజిబాబు, సీపీయం నాయకులు రవినాయక్, తిరుపతి రామూర్తి, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమడాల పరుశురాములు, పిల్లుట్ల సైదులు, వినోద్ నాయక్, పాపానాయక్, ఐద్వ నాయకులు వరలక్ష్మి, పాదూరి గోవర్ధన, ఉర్మిళ, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, కరీమున్నిసా, రషీదా, జూలకంటి మల్లీశ్వరి, గోవిందరెడ్డి, చౌగాని వెంకన్న, కోడిరెక్క మల్లయ్య, మునిసిపల్ కార్మిక సంఘం నేత సిహెచ్ వెంకన్న పాల్గొన్నారు.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



## దేవర విడుదలపై క్లారిటీ వచ్చేది అప్పుడే..

'ఆర్ఆర్ఆర్' తర్వాత తారక్ ఇమేజ్ పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు ఆయన పాన్ వరల్డ్ స్టార్. అందుకే దాదాపు 300కోట్ల భారీ బడ్జెట్‌తో హాలీవుడ్ రేంజ్‌లో 'దేవర' చిత్రాన్ని నిర్మిస్తున్నారు నిర్మాతలు నందమూరి కల్యాణ్‌రామ్, సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. హాలీవుడ్ స్టంట్ కొరియోగ్రాఫర్ కెన్నీ బేట్స్ తీర్చిదిద్దిన పోరాటలు సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ చెబుతున్నారు. ఇందులోని అండర్‌వాటర్ సీక్వెన్స్ కోసం జోడించిన వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్స్ ప్రేక్షకులను అద్భుతమైన అనుభూతికి లోనుచేస్తాయని వారు అంటున్నారు. ఇదిలావుంటే ఈ సినిమాను ఏప్రిల్ 5న విడుదల చేయాలని నిర్మాతలు భావించిన విషయం తెలిసిందే. అయితే, ఈ సినిమా షూటింగ్ సమయంలో ఇందులో విలన్‌గా నటిస్తున్న సైఫ్ అలీఖాన్ గాయపడటంతో షూటింగ్ కాస్త జాప్యం జరిగింది. దాంతో విడుదల తేదీని కూడా వాయిదా వేశారు. సైఫ్ విశ్రాంతిలో ఉండటంతో ఆయన లేని సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు కొరటాల. సైఫ్ వస్తే మిగతా టాకీ కూడా పూర్తి చేస్తారు. అప్పుడుకానీ విడుదల తేదీపై క్లారిటీ రాదని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే మాంటేజస్ సాంగ్ చిత్రీకరణ పూర్తయింది. నాలుగు పాటల చిత్రీకరణ మిగిలివుంది. ఇందులో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.




## బెర్లిన్‌కు పయనమైన బన్నీ

తెలుగు సినీచరిత్రలో ఉత్తమనటుడిగా జాతీయ పురస్కారం అందుకున్న తొలి హీరో అల్లు అర్జున్. 'పుష్ప' సినిమాకు గాను ఆయన జాతీయ ఉత్తమనటుడిగా నేషనల్ అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. తాజాగా బన్నీ మరో అరుదైన గౌరవాన్ని పొందారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో భారతీయ సినిమా తరపున ప్రాతినిధ్యం వహించే అద్భుతమైన అవకాశం అల్లు అర్జున్‌ని వరించింది. ఈ సందర్భంగా బెర్లిన్‌లో జరిగే 74వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో పాల్గొనేందుకు గురువారం జర్మనీ వెళ్లారు బన్నీ. ఇది నిజంగా బన్నీ కెరీర్‌లో హిస్టారికల్ మూమెంట్ అని చెప్పాలి. ఇదిలావుంటే.. ఆయన నటిస్తున్న 'పుష్ప2' సినిమాపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలే ఉన్నాయి. ఈ సినిమా ఈ ఏడాది ఆగస్టు 15న విడుదల కానున్న విషయం తెలిసిందే.



మాళవిక మోహనన్ అందాల మెరుపులు

## అరుదైన ఘనత

కన్నడ సోయగం రష్మిక మందన్న తిరుగులేని విజయాలతో దూసుకుపోతున్నది. 'పుష్ప' చిత్రంలో శ్రీవల్లి పాత్రతో దేశవ్యాప్తంగా యువతరానికి చేరువకావడమే కాకుండా నేషనల్ క్రష్‌గా పేరు తెచ్చుకుంది. ఇటీవల విడుదలైన 'యానిమల్' సినిమాలో గీతాంజలి పాత్రలో అద్భుత అభినయంతో మరింత పేరు సంపాదించుకుంది. తాజాగా ఈ అమ్మడు మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రకటించిన 'ఫోర్బ్స్ ఇండియా అండర్ 30' జాబితాలో అగ్ర స్థానంలో నిలిచింది. వివిధ రంగాల్లో విశేషంగా రాణిస్తున్న 30 ఏళ్ల లోపు ప్రతిభావంతుల జాబితాను ఫోర్బ్స్ విడుదల చేయగా..అందులో రష్మిక మందన్న అగ్ర స్థానాన్ని దక్కించుకుంది. ఈ విషయాన్ని ట్విటర్ వేదికగా తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేసింది రష్మిక మందన్న. ప్రస్తుతం ఈ భామ 'పుష్ప–2' షూటింగ్‌లో పాల్గొంటున్నది. ధనుష్–నాగార్జున మల్టీస్టారర్‌లో కూడా రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్నది.





## శివకార్తికేయన్ కొత్త చిత్రం

శివకార్తికేయన్ కథానాయకుడిగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో రూపొందిస్తున్న తాజా చిత్రం బుధవారం చెన్నైలో ప్రారంభమైంది. శ్రీలక్ష్మీ మూవీస్ సంస్థ పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నది. 'రెగ్యులర్ షూటింగ్‌ను మొదలుపెట్టాం. దర్శకుడు మురుగదాస్ తనదైన శైలి యాక్షన్ అంశాలతో కథను సిద్ధం చేశారు. హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినందిస్తుంది. శివకార్తికేయన్ కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నాం. ఆయన ట్కస్టైలిష్‌లుక్స్‌తో కనిపిస్తారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తాం' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సుదీప్ ఎలామన్, సంగీతం: అనిరుధ్, ఎడిటింగ్: శ్రీకర్ ప్రసాద్.

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు

**చేర్యాల,ఫిబ్రవరి 16 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకునూరు గ్రామ శివారులో గల పెద్ద వాగు నుండి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని మంతపురి ప్రశాంత్ తండ్రి కనకయ్య కు చెందిన ట్రాక్టర్ నెంబర్ (ఏపీ23కె -3958) గల దానిలో శుక్రవారం మధ్యాహ్నం సమయాన ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, సిబ్బంది వెళ్లి ట్రాక్టర్ ను పట్టుకొని చేర్యాల పోలీసులకు అప్పగించగా వారు విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్



అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటువంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# సెంట్రింగ్ బాక్స్ లను చోరీ చేసిన దుండగుల అరెస్ట్

**15 రోజుల వ్యవధిలో 7 చోట్ల చోరీ**

**చోరీకి పాల్పడిన వారిలో ముగ్గురు మైనర్లు**



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

గత 15 రోజులుగా పలు చోట్ల సెంట్రింగ్ బాక్సుల చోరీకి పాల్పడిన దుండగులను శుక్రవారం చిట్యాల పోలీసులు పట్టుకున్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నల్గొండ డి.ఎస్.పి కే.శివరాం రెడ్డి, నార్కట్ పల్లి సిఐ నాగరాజు తో కలిసి మాట్లాడుతూ చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో నూతనంగా ఇంటిని నిర్మిస్తున్న చింతపల్లి నరసింహ తన ఇంటి వద్ద స్లాబ్ వేయడం కోసం ఉంచిన 150 సెంట్రింగ్ బాక్సు లను ఈనెల 15 గురువారం తెల్లవారుజామున కొందరు అగంతకులు అశోక్ లేలాండ్ వాహనంలో సెంట్రింగ్ మెటీరియల్ను తీసుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా పక్కనే ఉన్న ఇంటి యజమాని నరసింహ చూసి కేకలు వేయడంతో అగంతకులు సెంట్రింగ్ బాక్సులతో వాహనంలో పారిపోయారు. దీంతో సెంట్రింగ్ బాక్సులకు సంబంధించిన వ్యక్తి మెట్టు కృష్ణయ్య తనకు సంబంధించిన 150 సెంట్రింగ్ బాక్సులు చోరీకి గురయ్యాయని తెలుపుతూ స్థానిక చిట్యాల పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీంతో శుక్రవారం తెల్లవారుజామున చిట్యాల ఎస్ఐ సైదా బాబు ఆధ్వర్యంలో జాతీయ రహదారి 65 పైన చెక్పోస్ట్ విధులు నిర్వర్తిస్తుండగా నార్కట్పల్లి నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనం లో అక్కడికి వచ్చిన దుండగులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని చాకచక్యంగా పట్టుకున్నారు. అనంతరం వారిని విచారించగా గత 15 రోజుల నుండి వివిధ ప్రాంతాలలో సెంట్రింగ్ బాక్సులకు సంబంధించిన పలు చోరీలకు పాల్పడినట్లు తెలియజేశారు. అందులో జనవరి 26న మోత్కూరు మండలంలోని దత్తప్ప గూడెం లో 150 సెంట్రింగ్ బాక్సులు, జనవరి 29న మోత్కూరు మండలంలోని అనాజిపురం గ్రామ శివారులో 17 పెద్ద సెంట్రింగ్ బాక్సులు, జనవరి 31న మోత్కూరు పట్టణ కేంద్రంలో 220 సెంట్రింగ్ బాక్సులు, ఫిబ్రవరి 9న చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో 150 సెంట్రింగ్ బాక్సులు, ఫిబ్రవరి 11న రామన్నపేట లోని 180 సెంట్రింగ్ బాక్సులను చోరీ చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. మొత్తం ఈ చోరిలో తొమ్మిది మంది గ్రూపుగా ఏర్పడి చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ తొమ్మిది మందిలో ముగ్గురు మైనర్లు ఉండడం విశేషం. వీరి వద్దనుండి రెండు లక్షల విలువగల 120 సెంట్రింగ్ బాక్సులు, నాలుగు లక్షల నగదు, అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచి దుండగులను పట్టుబడి చేసిన ఎస్ఐ డి. సైదాబాబు, హెడ్ కానిస్టేబుల్ బి.సత్యనారాయణ, ఎస్.కె అహ్మద్, కాంస్టేబుల్స్ కే నాగరాజు, ఎండి కలీం, ఎస్ సాయికుమార్, ఏ లింగయ్య, ఆర్ చిన్న బాబు, వరలక్ష్మి, హోంగార్డు సందీప్, శ్రీనులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వీరికి త్వరలోనే రివార్డు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

# సెంట్రింగ్ బాక్స్ లను చోరీ చేసిన దుండగుల అరెస్ట్:



**అక్షిత చిట్యాల:**

గత 15 రోజులుగా పలు చోట్ల సెంట్రింగ్ బాక్సుల చోరీకి పాల్పడిన దుండగులను శుక్రవారం చిట్యాల పోలీసులు పట్టుకున్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నల్గొండ డి.ఎస్.పి కే.శివరాం రెడ్డి, నార్కట్ పల్లి సిఐ నాగరాజు తో కలిసి మాట్లాడుతూ చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో నూతనంగా ఇంటిని నిర్మిస్తున్న చింతపల్లి నరసింహ తన ఇంటి వద్ద స్లాబ్ వేయడం కోసం ఉంచిన 150 సెంట్రింగ్ బాక్సు లను ఈనెల 15 గురువారం తెల్లవారుజామున కొందరు అగంతకులు అశోక్ లేలాండ్ వాహనంలో సెంట్రింగ్ మెటీరియల్ను తీసుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా పక్కనే ఉన్న ఇంటి యజమాని నరసింహ చూసి కేకలు వేయడంతో అగంతకులు సెంట్రింగ్ బాక్సులతో వాహనంలో పారిపోయారు. దీంతో సెంట్రింగ్ బాక్సులకు సంబంధించిన వ్యక్తి మెట్టు కృష్ణయ్య తనకు సంబంధించిన 150 సెంట్రింగ్ బాక్సులు చోరీకి గురయ్యాయని తెలుపుతూ స్థానిక చిట్యాల పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీంతో శుక్రవారం తెల్లవారుజామున చిట్యాల ఎస్ఐ సైదా బాబు ఆధ్వర్యంలో జాతీయ రహదారి 65 పైన చెక్పోస్ట్ విధులు నిర్వర్తిస్తుండగా నార్కట్పల్లి నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనం లో అక్కడికి వచ్చిన దుండగులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని చాకచక్యంగా పట్టుకున్నారు. అనంతరం వారిని విచారించగా గత 15 రోజుల నుండి వివిధ ప్రాంతాలలో సెంట్రింగ్ బాక్సులకు సంబంధించిన పలు చోరీలకు పాల్పడినట్లు తెలియజేశారు. అందులో జనవరి 26న మోత్కూరు మండలంలోని దత్తప్ప గూడెం లో 150 సెంట్రింగ్ బాక్సులు, జనవరి 29న మోత్కూరు మండలంలోని అనాజిపురం గ్రామ శివారులో 17 పెద్ద సెంట్రింగ్ బాక్సులు, జనవరి 31న మోత్కూరు పట్టణ కేంద్రంలో 220 సెంట్రింగ్ బాక్సులు, ఫిబ్రవరి 9న చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో 150 సెంట్రింగ్ బాక్సులు, ఫిబ్రవరి 11న రామన్నపేట లోని 180 సెంట్రింగ్ బాక్సులను చోరీ చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. మొత్తం ఈ చోరిలో తొమ్మిది మంది గ్రూపుగా ఏర్పడి చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ తొమ్మిది మందిలో ముగ్గురు మైనర్లు ఉండడం విశేషం. వీరి వద్దనుండి రెండు లక్షల విలువగల 120 సెంట్రింగ్ బాక్సులు, నాలుగు లక్షల నగదు, అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచి దుండగులను పట్టుబడి చేసిన ఎస్ఐ డి. సైదాబాబు, హెడ్ కానిస్టేబుల్ బి.సత్యనారాయణ, ఎస్.కె అహ్మద్, కాంస్టేబుల్స్ కే నాగరాజు, ఎండి కలీం, ఎస్ సాయికుమార్, ఏ లింగయ్య, ఆర్ చిన్న బాబు, వరలక్ష్మి, హోంగార్డు సందీప్, శ్రీనులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వీరికి త్వరలోనే రివార్డు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు..

# ఆర్.వి.టూర్స్.అండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ట్రావెల్ ఎక్స్ పో 2024- లక్కీ డిప్ విజేతలు.




**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

ఆర్.వి టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గత 45 రోజుల పాటు ఇరు తెలుగు రాష్ట్రాలలో నిర్వహించిన ట్రావెల్ ఎక్స్పో -2024 కు అనూహ్య స్పందన లభించింది. ఈ నేపథ్యంలో కూకట్ పల్లిలో గల ఆర్.వి టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ హెడ్ ఆఫీస్ పక్కనే గల హోటల్ డైన్ ఇన్ చైనా బ్యాంకిట్ హాల్ లో నేడు 16-02-2024 ఉదయం 10-00 గంటలకు నిర్వహించిన లక్కీ డిప్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తణికెళ్లభరణి చేతుల మీదుగా 10 మంది లక్కీడిప్ విజేతలను ప్రకటించారు .మొదటి ఐదుగురు,విజేతలకు ,యూరప్,దుబాయ్, చార్ధామ్, షిమ్లా,మనాలి,కాశ్మీర్,ట్రిప్ ని ఉచితంగా అందించారు.మొదటి విజేత ఎన్.రఘునాథ రావు,రెండవ విజేత సి.వి.ఎస్ సాయినాథ్,మూడవ విజేత మూర్తి రెడ్డి,శేఖర్ రెడ్డి,నాల్గవ విజేత నీలి అశోక్ కుమార్,ఐదవ విజేత సిహెచ్.లక్ష్మి దేవి,అలాగే తిరుపతికి సంబందించిన మరో ఐదుగురు విజేతలను కూడా ప్రకటించారు. తిరుమల తిరుపతి దర్శనానికి సంబందించిన ప్యాకేజీ విజేతలు ఐదుగురు గుజ్జ గంగారావు,ె.క.శశి రేఖ , వెంపటి రాధా కృష్ణ ,ఎన్.నరసింహులు , ఉల్లి విజయ్ కుమార్లఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన,కష్టమర్లకు,శ్రేయోభిలాషులకు మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్.సంస్థ అధినేత ఆర్.వి రమణ.



# కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ జిల్లా బంద్ విజయవంతం

**-బిజెపి ప్రభుత్వాన్ని ఓడించేందుకు శ్రామిక ప్రజలు సమాయత్తం కావాలి**

**-బంద్ ను విజయవంతం చేసిన కార్మికులకు కర్షకులకు వ్యాపారస్తులకు అందరికీ ధన్యవాదాలు.**

**-అఖిలపక్ష పార్టీల నాయకులు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ దేశవ్యాప్తంగా జరిగిన గ్రామీణ బంద్ కార్మికుల సమ్మె సందర్భంగా ఖమ్మం జిల్లాలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు,జాయింట్ ప్లాట్ఫారమ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బందు విజయవంతం అయ్యింది. ఈ బంద్ తో నిరసన ప్రారంభం మాత్రమే వచ్చే ఎన్నికల్లో నరేంద్ర మోడీని గద్దె దించడమే లక్ష్యంగా కార్మికులు కర్షకులు సామాన్య ప్రజలు సిద్ధంగా ఉండాలని అఖిలపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు.బందు కార్మికుల సమ్మె సందర్భంగా పాత బస్టాండ్ వద్ద కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు గాదె లక్ష్మీనారాయణ తుమ్మ విష్ణువర్ధన్ పుల్లయ్య ఐ వెంకన్నల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు యం.సాయిబాబు అఖిలపక్ష పార్టీల నాయకులు సిపిఎం రాష్ట్ర రాష్ట్ర నాయకులు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు సిపిఐ రాష్ట్ర నాయకులు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముఖ్య శేఖర్ గౌడ్ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికొచ్చి 10 సంవత్సరాలు పూర్తైంది. ఐనా రైతాంగ కార్మికవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారు.నేడు నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయాయి. బిజెపి నరేంద్రమోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్టస్థాయికి చేరాయని 2023లో పాలకులు కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారు.2019 - 2022 మధ్యకాలంలో 1 శాతంగా ఉన్న బడా కార్పోరేట్ల వాస్తవ ఆదాయం 30 శాతం వృద్ధి చెందగా, పేదల వాస్తవ ఆదాయం 11 శాతం పడిపోయింది. ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు కనీవినీ ఎరుగని రీతిలో 30 నుండి 56 శాతం వరకు పెరిగాయి. పెట్రోలు ఉత్పత్తులపై కేంద్రప్రభుత్వం పన్నుల వాటాను 243 శాతానికి పెంచింది. ఉద్యోగాలు అందుబాటులో లేనందున స్వయం ఉపాధిలో సరైన వేతనం లేని కార్మిక కుటుంబాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వరంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తున్నది. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థల్లో 100 శాతం వాటాలు తెగనమ్ముతున్నది.నేషనల్ మానిటైజేషన్ పైప్ (ఎన్ఎంపి) పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తున్నది. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నది. సింగరేణిలోని 4 బొగ్గు గనులను వేలం వేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నది. కార్మికులు, మధ్యతరగతి ప్రజల్లో అత్యధికులు పాలసీదార్లుగా వున్న ఎల్ఐసి వాటాలను అమ్మేందుకు తెగబడిందని వారు పేర్కొన్నారు. 2014 స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు ఎంఎస్పి (మినిమం సపోర్ట్ ప్రైస్) చెల్లిస్తామన్న హామీని బిజెపి ప్రభుత్వం నిలబట్టుకోలేదు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఎసి 2 ం 50% ఉండేలా చట్టబద్ధత కల్పించాలని కేరళ తరహా రుణవిమోచన చట్టం తీసుకురావాలని అన్ని బ్యాంకింగ్ సంస్థల నుండి ఒకేసారి రుణమాఫీ చేయాలని విద్యుత్ (సవరణ) చట్టం ద్వారా విద్యుత్ రంగ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని 3 రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సుదీర్ఘ కాలంగా సంయుక్త కిసాన్ మోర్చా చేస్తున్న డిమాండ్ను పట్టించుకోవడం లేదు.అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చింది. వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది. సమ్మె హక్కును కాలరాస్తున్నది. పిఎఫ్ ఇఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నది. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నది. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నది. కనీస వేతనం నెలకు రూ.26,000/-లు నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించటం లేదు. కోట్లాది మంది కార్మికులకు వర్తించే ఇపిఎస్ పెన్షన్ నెలకు రూ.10,000/- లకు పెంపు, సిపిఎసన్ను రద్దు చేసి, పాత పెన్షన్ (ఓపిఎస్) ను పునరుద్ధరణను వ్యతిరేకిస్తున్నది. కేంద్ర ప్రభుత్వోద్యోగులకు 8వ పే కమిషన్ ను నియమించకుండా జాప్యం చేస్తున్నదని వారు



విమర్శించారు.నయా ఉదారవాద విధానాల వినాశకర ప్రభావం గురించి ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ యొక్క మత విభజన కుతంత్రాలను కార్మికవర్గంలో ఎండగట్టాలి. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని ఓడించేందుకు శ్రామిక ప్రజలను సమాయత్తం చేయాలి.అఖిలపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల సంఘాల నాయకులు ఎర్ర శ్రీకాంత్ పోటు ప్రసాద్ జి రామయ్య కళ్యాణం వెంకటేశ్వరరావు సింగ్ నరసింహారావు నరాల నరేష్ ఆవుల అశోక్ తోట రామాంజనేయులు పాషా పాల్వంచ కృష్ణ లక్ష్మీనారాయణ ఆవుల వెంకటేశ్వర్లు సిహెచ్ విప్లవ్ కుమార్ గోవిందరావు మెరుగు సత్యనారాయణ ఎర్ర శ్రీనివాసరావు మహిళా సంఘాల నాయకులు శిరోమణి బండి పద్మ పోటు కళావతి పి.రమ్య శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ న్యూ గ్రాడ్యుయేట్ జేఏసీ కార్యాలయం ప్రారంభం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ న్యూ గ్రాడ్యుయేట్ జేఏసి కార్యాలయం ఖమ్మం రూరల్ మండలం తలంపాడు గ్రామంలో శుక్రవారం ప్రారంభించారు. అంతర్జాతీయ ఆంగ్ల నిపుణులు మాజీ సైనికో ఉద్యోగి ఎస్ఎం అరుణ్ ఈ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఎం అరుణ్ మాట్లాడుతూ పట్టభద్రులంతా మార్చి 14 వ తేదీ లోగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పట్టభద్రులు సమాజంలో జరుగుతున్న అంశాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని కోరారు. పట్టభద్రులు ఆన్లైన్ ఆఫ్లైన్ ద్వారా తమ ఓటు హక్కును నమోదు చేసుకుని ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికల్లో ఓటు హక్కుని పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ న్యూ గ్రాడ్యుయేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు వడిగ రాజ్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాళ్ళ భానుచందర్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వి రాజేశ్వరరావు రాష్ట్ర కోశాధికారి తేరాల సాధన రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి నాగరాజ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోదుగు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కి శుభాకాంక్షలు తెలిపిన మహ్మద్ జావిద్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమతలైన అజ్మతుల్లా హుసేనిని ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖమ్మం నియోజకవర్గం పిసిసి సభ్యులు మహ్మద్ జావిద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# చిట్యాల ఎంపిడిఓ గా ఎస్పీ జయలక్ష్మి

**అక్షిత చిట్యాల**

చిట్యాల మండల పరిషత్ అభివృద్ధి అధికారినిగా ఎస్పీ జయలక్ష్మి శుక్రవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టింది. ఈమె సంగారెడ్డి జిల్లాలో ఎంపీడీవో గా పనిచేసి సాధారణ ఎన్నికల్లో భాగంగా బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి



అభినందనలు తెలిపారు. మండల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని ఆమె కోరారు..

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

శనివారం, 17 ఫిబ్రవరి 2024 పేజీలు : 8

## రైతు, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి




వార్త 8లో

# ఈవీఎంల తొలి స్థాయి తనిఖీ

## కలెక్టర్ హరి చందన






**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాములో నిర్వహిస్తున్న ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి శుక్రవారం తనిఖీ చేశారు. ఈనెల 5 నుండి ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో 20 మంది ఈసీఐఎల్ ఇంజనీరింగ్ అధికారులు, రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ...మిగతా 2లో




## "మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే..కలెక్టర్ హరి చందన

వార్త 8లో

# ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ వద్దిరాజు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి తన అభ్యర్థిత్వం ఖరారు కావడానికి సంపూర్ణ సహకారం అందించిన కవితకు ఎంపీ రవిచంద్ర ఆమె నివాసానికి వెళ్లి తాజా పండ్లతో కూడిన బుట్టను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు, ధన్యవాదాలు చెప్పారు.

# ఆర్వో వాటర్ ప్లాంట్ వితరణ

**చేర్యాల,ఫిబ్రవరి 16 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో ఉల్లేంగల సేవా ట్రస్ట్ చైర్మన్ ఉల్లేంగల పద్మ - ఏకానందం వారి కూతురు కుమారి డాక్టర్ ఉల్లెంగల సుష్మ స్వరాజ్ జన్మదినం సందర్భంగా, శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్వో వాటర్ ప్లాంట్ వితరణ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఏకానందం మాట్లాడుతూ విద్యార్థులకు తాగునీరు ప్రధానం కావున, ఉల్లెంగల సేవా ట్రస్ట్ ద్వారా విద్యార్థుల కు వాటర్ ప్లాంట్ ఉండాలని ఉద్దేశంతో ఆర్వో వాటర్ ప్లాంట్ వితరణ చెయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో హై స్కూల్, ప్రైమరీ పాఠశాల హెచ్ ఎంలు ఐలయ్య ,సులోచన, హై స్కూల్ మాజీ ఛైర్మన్ కోతి దాసు,ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్, మరియు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలలో నులి పురుగుల మందు పంపిణీ

వార్త 8లో

# పల్లెల్లో ప్రగతి పనుల పూర్తిపై దృష్టి సారించాలి

వార్త 8లో





## మేడారంలో మొక్కలు చెల్లించిన బచ్చలికూరి నాగరాజు

వార్త 8లో

# నరేంద్రమోడీని గద్దె దించాలి

**గరిడేపల్లి అక్షిత న్యూస్**




కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న, రైతాంగ, కార్మిక, ఉద్యోగ నిరంకుశ విధానాలు నశించాలి అంటే, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్రమోడీ నాయకత్వం లోని బిజెపి ని చిత్తు చిత్తు గా ఓడించాలని, దేశా వ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా గరిడేపల్లి లో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ గరిడేపల్లి మండల కేంద్రం లో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్టీయు, ఐఎన్టియూసి ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న సమ్మె ను నిర్వహించారు. ఈ సందర్బంగా గరిడేపల్లి మెయిన్ రోడ్డు కల్మలచెరువు ఎక్స్ రోడ్డు లో సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈ సభలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, ఎక్స్ జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండెం శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకుబ్, మైబెల్లి, ఐయప్టీయు జిల్లా అధ్యక్షులు కామళ్ళ నవీన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి, లు మాట్లాడుతూ, కేంద్రం లోని నరేంద్రమోడీ ప్రభుత్వం నియంత లాగ పాలన చేస్తూ, కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కూడా రద్దు చేసి కార్మికుల హక్కులను హరిస్తున్నారని, తమకు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చమని ఢిల్లీ కి వెళ్లుచున్న రైతులను, బారికేడ్లు అడ్డంగా పెట్టి, లాటీ ఛార్జి చేసి, ఎక్కడి కక్కడ నిర్భంధం కొనసాగిస్తూ ఢిల్లీకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని వారు అన్నారు. ఈ నిర్భందాలు పోయి, మన హక్కులు కాపాడాలంటే బిజెపి ని గద్దె దించటమే మార్గం అని వారు అన్నారు. అంతకు ముందు కార్మికులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, గ్రామ పంచాయతీ వర్కర్స్, భవన నిర్మాణ కార్మికులు, కార్పెంటర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పట్నం మహేందర్ రెడ్డి దంపతుల చేరికతో పట్నంలో పార్టీ క్యాడర్ లో హర్షం..

**శేరిలింగంపల్లి**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**





తెలంగాణ ముఖ్యమంత్రి అనుములు రేవంత్ రెడ్డి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక ఎంపీల విజయం కోసం పథక రచన చేస్తు న్నాయని తాజాపరిణామాలు అద్దం పడుతున్నాయి మాజీ రంగారెడ్డి జిల్లా మంత్రివర్యులు పట్నం మహేందర్ రెడ్డి ,వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి.సునీత రెడ్డి ,గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు డాక్టర్.రామ్మోహన్,కార్పొరేటర్ బొంతు శ్రీదేవి లను కాంగ్రెస్ పార్టీ చేర్చుకోవడంతో వలసలు షురూ అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ క్యాడర్లో నయా జోష్ నీ నింపడానికి పార్టీ నీ నగరంలో మరింత పటిష్టంగా ఉండడానికి బలమైన నాయకత్వం ను ఎంచుకుని మరీ పార్టీలో కి తీసుకుంటుంది. ఈ సందర్బంగా సి ఎం రేవంత్ రెడ్డి నిమర్యాద పూర్వకంగా కలిసి పార్టీ విజయం కోసం శాయా శక్తుల కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు. సి ఎం వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,నాగార్జున సాగర్ ఎమ్మెల్యే శ్రీ.జయవీర్ రెడ్డి ,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ లు పాల్గొన్నారు

# కె ఎల్ మాట్ పరీక్ష ఫలితలను విడుదల చేసిన మంత్రి సీతక్క..

## కె ఎల్ ఇంజనీరింగ్ తుది విడత ప్రవేశ పరీక్ష షెడ్యూల్ విడుదల

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

విద్యార్థులు ఉన్నత విద్యా కోర్సులను చదవటం ద్వారా అత్యున్నత స్థాయికి వెళ్లే అవకాశం ఉందని అన్నారు.మంత్రి సీతక్క.హైదరాబాద్, విజయవాడ క్యాంపస్ లలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశానికై జాతీయ స్థాయిలో మొదటి విడతగా నిర్వహించిన కె ఎల్ మాట్ 2024 పరీక్ష ఫలితాలను పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.కుత్బుల్లాపూర్. నియోజకవర్గ బాచుపల్లి క్యాంపస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యా కోర్సులను చదవటం ద్వారా అత్యున్నత స్థాయికి వెళ్లే అవకాశం ఉందని అన్నారు. మెరుగైన విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. పరిశోధన కేంద్రాలను పరిశీలించిన మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. హైదరాబాద్, విజయవాడ క్యాంపస్ లలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికై జాతీయ స్థాయిలో నిర్వహించే తుది విడత ప్రవేశ పరీక్షల షెడ్యూల్ ను కూడా మంత్రి ఈ సందర్బంగా విడుదల చేశారు. మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న ప్రవేశ పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవలని సూచించారు. రాష్ట్రంలో ఉన్నత విద్యా, ఉద్యోగాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీతక్క పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రానిస్తున్నారని, వారి భద్రత, స్వయం శక్తి వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ చేస్తున్నట్లు చెప్పారు. అసెంబ్లీలో టిఆర్ఎస్ పార్టీ వాళ్లు చేస్తున్న పనితీరు బాగోలేదని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతరకి ప్రజలు పెద్ద ఎత్తున ప్రజలు హాజరవుతారని అన్నారు పనులన్నీ పూర్తయ్యాయని పరువు ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు.




# ఈవీఎంల తొలి స్థాయి తనిఖీ





(మొదటి పేజీ తరువాయి)

తనిఖీ నిర్వహిస్తు న్నారు. శుక్రవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో 5 శాతం ఈవీఎంల మాక్ పోలింగ్ సైతం నిర్వహించడం జరిగింది. కాగా జిల్లాలో 4222 బ్యాలెట్ యూనిట్లు ,2296 కంట్రోల్ యూనిట్లు, 2784 వివి ప్యాట్ల ఉండగా, వీటన్నింటికీ మొదటి స్థాయి తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో 4072 బ్యాలెట్ యూనిట్లు ,2291 కంట్రోల్ యూనిట్లు, 2779 వివి పాట్లు ఎన్నికల నిర్వహణకు ఉన్నాయని, తక్కినవి ఈసీఐఎల్ కు పంపించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్. అశోక్, బి ఆర్ ఎస్ నుండి బి.పిచ్చయ్య,సిపిఐ(ఎం) నుండి పి.నర్సి రెడ్డి, బిఎస్పి నుండి కె.కాన్షిరామ్,ఎస్. కె. చాంద్ పాషా,బి జె పి నుండి పి.లింగ స్వామి,టి డి పి నుండి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ కార్మికుల ధర్నా..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది కి పనికి తగ్గ వేతనం ఇవ్వాలని కోరుతూ ఎ.ఐ.టి.యూ. సి అనుబంధ సంస్థ అవుట్ సోర్సింగ్ సిబ్బంది శుక్రవారం రోజు కొండాపూర్ లోని రంగారెడ్డి జిల్లా ఆసుపత్రి ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు కాంట్రాక్ట్ బేసిక్ మీద పనిచేస్తున్న తమకు కార్మిక జీవో ప్రకారం 13600 వేతనం ఇవ్వాల్సి ఉండగా కేవలం 11 వేలు మాత్రమే చెల్లెస్తున్నారని, అదికూడా మూడు, నాలుగు నెలలకు ఒకసారి చెల్లిస్తూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై ఆసుపత్రి సూపరిండెంట్ కు వినతి పత్రం ఇచ్చామని, శ్రమ దోపిడి ని అరికట్టి మా న్యాయమైన డిమాండ్లను సాధ్యమైనంత తొందరగా పరిష్కరించాలని కోరారు

# కేంద్ర ప్రభుత్వం ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి - యు.ఎస్.పి.సి .

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలి,విద్యుత్ చట్ట సవరణను రద్దు చేయాలి,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాన్ని నిలిపివేయాలి, ఆదాయపన్ను స్లాబులను కనీసం 8 లక్షలకు సవరించాలి,సి పి ఎస్ %ఆ% పి ఎఫ్ ఆర్ డి ఏ లను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలి,ఎన్ ఈ పి -2020 ని ఉపసంహరించుకోవాలి,విద్యారంగానికి బడ్జెట్ లో కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేస్తూ, సార్వత్రిక సమ్మెకు మద్ధతుగా మండలంలోని వివిధ పాఠశాలల్లో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు మరియు పాఠశాల విధుల అనంతరం రామన్నపేట మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో యు.ఎస్.పి.సి జిల్లా, మండల నాయకులు ముసుగు వెంకట్ రెడ్డి,కంచి రవికుమార్, బోయ రాములు, బొక్క వెంకట్ రెడ్డి,కట్ట మల్లయ్య,సిలివేరు అనిల్ కుమార్,బి .లింగయ్య, ఎండీ .నజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా నూతన మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా..- అబ్దుల్ గఫార్ ఏకగ్రీవ ఎన్నిక



**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జిహెచ్ఎంసి చైర్మన్ హర్షద్ షేక్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చైర్మన్ అడ్వకేట్ హుస్సేన్ మహమ్మద్ సాబ్, ల ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా. అబ్దుల్ గఫార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు నాకు ఇవ్వడంతో చాలా సంతోషకరమని అలాగే మైనార్టీల తరపున ప్రతి ఒక్క అంశంపై మాట్లాడి న్యాయం చేస్తానని నాకు పదవి బాధ్యతల అప్పజెప్పిన జిహెచ్ఎంసి చైర్మన్ హర్షద్ షేక్ సాబ్ జిల్లా చైర్మన్ అడ్వకేట్ హుస్సేన్ మహమ్మద్ సాబ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు...

# నిందితుల్ని కఠినంగా శిక్షించాలి

**గరిడేపల్లి అక్షిత న్యూస్**



రంగారెడ్డి జిల్లా జాన్వాడ గ్రామం లో క్రైస్తవులపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి అని ఈరోజు గరిడేపల్లి మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు కేజే ఉదయ్ బాబు, జేఏసీ అధ్యక్షులు మంద బెంజిమెన్ గరిడేపల్లి మండల అధ్యక్షులు ఏ మత్తయి మాట్లాడుతూ ప్రభుత్వము వెంటనే స్పందించి దోషులపై ఎస్సీ ఎస్టీ యాక్టు కింద కేసు నమోదు చేయాలని బాధితులకు ఒక్కరికి ఐదు లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని చర్చి మరమ్మతులు చేయాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షిణ చర్యలు తీసుకోవాలి భద్రత కల్పించాలి. ఈ క్రమంలో గరిడేపల్లి ఎస్సై, ఎమ్మార్వోని కలిసి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ జోసఫ్, పాస్టర్ జీవన్, పాస్టర్ యోహాన్, పాస్టర్ అశోక్ బ్రదర్ రమేష్, పాస్టర్ జోసెఫ్ పాస్టర్ అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి ఎస్సైగా నూతనంగా పూర్తి బాధ్యతలు స్వీకరించిన ఈ సైదులు కి శుభాకాంక్షలు

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

ఈరోజు గరిడేపల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా పూర్తి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఈ సైదులు ని మర్యాదపూర్వకంగా మండల యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శాల్వాలు, బోకెలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండు అశోక్, జయరాజు, మహేష్, నరేష్, గిరి, వినయ్, గురేశ్, నరేష్, గరిడేపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి సైదులు తదితరులు ఉన్నారు.




# ఎంపిహెచ్ డబ్ల్యు ఫలితాల్లో ఖమ్మం మహిళా ప్రాంగాణం ప్రభంజనం

**-రాష్ట్ర స్థాయిలో 2 వ 4 వ స్థానాలు కైవసం**

**-జిల్లా స్థాయిలో 1 నుండి 10 ర్యాంకులు కైవసం**

**-వేల్పుల విజేత మహిళా ప్రాంగనాధికారిణి**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మహిళా ప్రాంగణం అంటే మహిళలకు కుట్లు అల్లికలు కంప్యూటర్ కోర్సు నేర్పే ప్రభుత్వ సంస్థ అనుకునేవారు ఇదివరకు కానీ 2022 వ సంవత్సరం నుండి మహిళా ప్రాంగాణాల్లో 2 సంవత్సరాల ఎంపిహెచ్ డబ్ల్యు నర్సింగ్ కోర్సు ను ప్రవేశపెట్టారు.రాష్ట్ర స్థాయి లో అన్ని జిల్లాలో కాకుండా ఖమ్మం వరంగల్ ఆదిలాబాద్ జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్ ల కింద ఈ కోర్సు ను ప్రవేశ పెట్టగా ఒక







సంవత్సరం పూర్తయి రెండవ సంవత్సరం కోర్సు నడుస్తుంది.ఈ మొదటి సంవత్సర ఫలితాల్లో ఖమ్మం మహిళా ప్రాంగణం కు రాష్ట్ర స్థాయి లో 2 వ 4 వ ర్యాంకులు సాధించి అగ్ర భాగాన నిలిచింది.అంతే కాకుండా జిల్లా స్థాయి లో మొదటి పది ర్యాంకులు కూడా మహిళా ప్రాంగణం విద్యార్థులే సాధించడం విశేషం.ఖమ్మం తో పాటు ప్రారంభించిన ఆదిలాబాద్ వరంగల్ మహిళా ప్రాంగణంలలో కూడా 100% ఫలితాలు సాధించి విజయ డంకా మోగించారు

**చాలా ఆనందంగా ఉంది**

**-వేల్పుల విజేత**

**మహిళా ప్రాంగణం అధికారిణీ**



మా ఖమ్మం మహిళా ప్రాంగణం లో చదివే పిల్లలు అందరూ మారుమూల ఏజెన్సీ ప్రాంత వాసులే వారికి మేము మంచి విద్య భోజన సదుపాయం కల్పించాం.పిల్లలను తెల్లవారుజామునే లేపి చదివించే వాళ్లం.నిరంతరం వారి ప్రగతి ని పర్యవేక్షించే వాళ్లం.మంచి ర్యాంకులు వస్తాయి అనుకున్నాం కానీ రాష్ట్ర స్థాయిలో 2, 4 ర్యాంకుల ను ఊహించ లేదు.చాలా ఆనంద గా ఉంది.తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో స్త్రీ శిశు సంక్షేమ సంచాలకులు దివ్య సహకారం తో అప్పటి వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు మరియు నేటి స్త్రీ శిశు సంక్షేమ కార్యదర్శి వాకాటి కరుణ సహకారం తో ఇప్పటి మా సంచాలకులు నిర్మల క్రాంతి వెస్లీ ప్రోత్సాహం తో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ప్రోత్సాహంతో మా శాఖా ఎజీఎం పద్మావతి మేనేజర్ విజయ శ్రీ నిరంతర పర్యవేక్షణలో మేము ఈ రకం గా స్టేట్ ర్యాంకు లు సాధించడం చాలా ఆనందం గా ఉందన్నారు.దీన్ని ఇకపై కూడా నిలుపుకుంటాము అని ఈ సందర్భంగా గా తెలిపారు.



# కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజేపి సర్కార్

## గ్రామీణ బంద్ సందర్భంగా సిఐటియు ఆద్వర్యంలో ర్యాలి








**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

కేంద్ర బిజేపి ప్రభుత్వ కార్పోరేట్,మతతత్వ విధానాలపై కార్మికుల దిక్కార పతాకం కార్మికుల సమ్మె అని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలో సిఐటియు ఆద్వర్యంలో కార్మిక సమ్మె సందర్భంగా మండల కేంద్రంలో బారి ర్యాలి నిర్వహించి సుభాష్ సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు ఇ సందర్భంగా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పదేళ్ళ పాలనలో కార్మికులు,రైతులు,కూలీలు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. కార్పోరేట్లకు అనుకూలమైన చట్టాలు తీసుకువచ్చి దేశాన్ని దోచుకుతింటుందన్నారు.మతం పేరుతో వైషమ్యాలు సృష్టించి అధికారమే లక్ష్యంగా పనిచేస్తుంది. నాలుగు లేదర్ కోడ్,మూడు రైతు చట్టాలతో రైతులు,కార్మికులను నిర్వీర్యం చేస్తూందన్నారు. ఐసిడిఎస్ లకు బడ్జెట్ కేటాయింపులు తగ్గించి అంగన్ వాడీ వ్యవస్థను ప్రశ్నార్ధకంగా మారుస్తుందన్నారు. సంఘటిత ,అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ది చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌరిగె సోములు,వ్య.కా.స జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య,సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం,అంగన్ వాడి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష,కార్యదర్శులు బాదె మంజుల,లలిత,బద్రున్నిసా,ఎ ుజాత, నకిరేకంటి రాము,భూడిద భిక్షం,వంగాల మారయ్య,కందుల హనుమంతు,కల్లూరి నగేష్,దండిగ అంజయ్య,గంటెపాక శివ కుమార్,బల్గూరి అంజయ్య,మీర్ ఖాజాఅలి తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలను బచ్చన్నపేటలోని స్థల సేకరణ చేసి ఏర్పాటు చేయాలి...?

## గురుకులాల్లోనే మెరుగైన విద్య.... !!

## కాంగ్రెస్ నాయకులు గంగరబోయిన మహేందర్....!!

**జనగామ, అక్షిత ప్రతినిధి,**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు, గంగరబోయిన మహేందర్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల ఎం జె పి టి బి సి డబ్ల్యూ ఆర్ స్కూల్ కార్పొరేట్ స్థాయి సౌకర్యాలున్న ప్రభుత్వ గురుకులాల్లోనే మెరుగైన విద్య సాధ్యమని అధికారులు, ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. 2018 సంవత్సరంలో జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలానికి రెండు మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు కావడం జరిగింది. కానీ బచ్చన్నపేట మండలంలో రెసిడెన్షియల్ కళాశాలలకు సంబంధించిన భవనాలు లేవని బచ్చన్నపేట పేరున మంజూరు కాబడిన గురుకుల రెసిడెన్షియల్ కళాశాలలను జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రక్కన ధర్మకంచ మినీ స్టేడియం దగ్గరలో బాలుర పాఠశాల, మరొకటి జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలోని విద్యాభారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విబి ఐ టి,ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో బాలికలకు సంబంధించిన పాఠశాలను ఏర్పటు చేయడం జరిగింది.బచ్చన్నపేట మండల బాలికలకు మరియు బాలురులకు (వెనుకబడిన షెడ్యూల్డ్ కులాల విద్యార్థిని, విద్యార్థులు) ఇబ్బందులు పడుతున్నారు. ఎల్బీ స్టేడియంలో గురుకుల ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని నియోజకవర్గాల్లో



గురుకుల పాఠశాలలకు కావాల్సిన స్థలాలను సేకరించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది.అనిబచ్చన్నపేట మండలానికి మంజూరు కాబడిన గురుకుల కళాశాలకు బచ్చన్నపేట మండలంలో సరిపడ స్థలం, పక్కా భవనాలు లేవనే కారణాలతోనే గత ఆరు సంవత్సరాల నుండి జనగామ జిల్లా కేంద్రంలో ఒకటి, పెంబర్తి గ్రామంలో మరొకటి కొనసాగుతున్నందున వెంటనే ప్రభుత్వం స్పందించి బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ, దేవాదాయ భూములు ఉన్నాయని వెంటనే రెవెన్యూ అధికారులచే గుర్తించి, మోక విచారణ జరిపించి స్వాధీనం చేసుకొని గురుకుల పాఠశాల భవనాలకు కేటాయించాలని బచ్చన్నపేట మండలానికి గత ఆరు సంవత్సరాల క్రిందట మంజూరు కాబడిన రెసిడెన్షియల్ పాఠశాలలను బచ్చన్నపేట మండలంలోనే కొనసాగేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అధికారులను గిరబోయిన మహేందర్ కోరారు.

# మేడిగడ్డ పాపం బిఆర్ఎస్ పార్టీదే

- ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది బీర్ఎస్
- బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు
- నిరుద్యోగుల పాపం బిఆర్ఎస్ పార్టీదే
- 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు
- ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసిన పాపం బీర్ఎస్ దే
- కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మేడిగడ్డ ప్రాజెక్టు డ్యామేజీ బిఆర్ఎస్ పార్టీ అవినీతి వల్లే జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకృష్ణ విమర్శించారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఏఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగింతకి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పుకుంటూ సంతకం చేసి ఈరోజు ప్రజలని తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతుందని అన్నారు.మాజీ సీఎం కేసిఆర్ నల్లగొండ సభలో మాట్లాడిన తీరు దయ్యాలు వేదాలు వర్ణించినట్లు ఉందని విమర్శించారు. గత తొమ్మిది సంవత్సరంలో బిఆర్ఎస్ హయాంలో అనేక ప్రభుత్వం పాఠశాలలు మూత పడ్డాయని, లేక ఉంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఆశతో ఎదురు చూశారని అన్నారు.పేరుకే గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసిన బోధించడానికి ఉపాధ్యాయులు లేక గదులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో టిఆర్ఎస్ పార్టీ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, రాష్ట్ర ప్రజలను అప్పుల పాలు చేసిందని విమర్శించారు.లక్షలాదిమంది నిరుద్యోగులు కష్టపడి కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయలు వెచ్చించి పరీక్షలు రాస్తే పేపర్ లీకేజీలతో అనేకమంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఈ పాపం బిఆర్ఎస్ పార్టీదేనని అన్నారు.9 ఏళ్ల పాలనలో నిరుపేద కుటుంబాలకు ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి గొప్పలు చెప్పుకోనే ప్రయత్నం చేస్తుందని, తెలంగాణ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో టిఆర్ఎస్ పార్టీని నమ్మబోరని తెలిపారు. 9 ఏండ్ల పాలనలో సూపర్ అనేక తప్పిదాలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని, మోసం చేసిన పార్టీ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 2నెలలు పూర్తి కాలేదు అప్పుడే మా ముఖ్యమంత్రి మీద, ప్రభుత్వం మీద నిందలు వేయడం సిగ్గు చేయడానికి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు.

# గ్రామీణ బంధు ను జయప్రదం చేయండి

హైదరబాద్ అక్షిత ప్రతినిధి..

బిజెపి కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్ ను బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎక్స్ రోడ్డు లోని బస్ భవన్ నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహము వరకు ర్యాలీ నిర్వహించడం అయినది. ఈ ర్యాలీలో ఏ.ఐ.సి.టి.యు, బి.ఎల్.టీ యు, టి.ఎఫ్.టి.యు , బి. ఎఫ్.టి.యు, టి.బి.సి. టి.సి , సి.పి.ఐ. ఎం ఎల్, ఆర్.ఐ.టి.యు.సి, టి.ఏ.కే.ఎస్.ఎస్ , ఏ.అర్.కే.ఎస్ ఎస్ , డి బి ఎఫ్, ఎన్ ఎస్ ఎస్, పి. ఆర్ యు ఎఫ్, బి. ఎం ఎస్, ఏ.పి .ఎం ఎస్. కే. వి , టి ఎ ఆర్ కె యస్, యు ఏ కె. ఏ వి , ఎస్. బి. ఎన్.కే. ఎస్ , టి ఎస్ బి, ఐ .ఎన్. కే .టి. యు , టి.బి.ఎన్. సి. కే యు, టి.పి. ఎస్. ఎస్ , టి బి.ఎన్.కే.ఎస్ మొదలగు కార్మిక సంఘాల నాయకులు తుడుం అనిల్ కుమార్ ఏఐసిటియు రాష్ట్ర అధ్యక్షులు, చంద్రశేఖర్ ప్రసాద్ బి యల్ టి యు, ఎస్ కుమార్ ఏ ఆర్ కె ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ఏ యాదగిరి డి బిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, జి.చంద్ర మౌళి ఎస్ బిఎన్ కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ,ఏ యాదగిరి టి ఏ ఆర్ కె ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఇ.చిన్నారావు టి ఎస్ బి %డ%ఐ ఎన్ కే టి యు రాష్ట్ర అధ్యక్షులు ,కందుల ధనలక్ష్మి ,జి. శివాని ఏఐసిటియు, ఆంజనేయులు తదితర కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొని కేంద్రం ప్రభుత్వ కార్మిక కర్షక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేక నినాదాలు చేస్తూ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆధిపత్య కార్పొరేట్ కాషాయకరణ ఆర్ధిక విధానాలతో ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేసి, బిజెపి కేంద్ర ప్రభుత్వానికి అత్యంత ప్రీతిపాత్రులైనా ఆదాని, అంబానీల ప్రైవేట్ కంపెనీల అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టింది.స్వాతంత్ర్యానికి పూర్వం నుండి కార్మిక వర్గం తమ నెత్తురు దారపోసిన సాధించిన కార్మిక హక్కులను, కార్మిక చట్టాలను అదాని, అంబానీల కంపెనీల లాభాల కోసం సవరించింది. ఆధిపత్య కులాల యాజమాన్యంలోని స్వదేశీ, విదేశీ గుత్తపెట్టుబడిదార్ల రక్షణ కోసం నాలుగు కార్మి వ్యతిరేక చట్టాలను





తెచ్చింది. మోదీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం దేశ సంపద సృష్టికి కారణమైన కార్మిక వర్గాన్ని, రైతాంగాన్ని, వివిధ వృత్తులను, దేశీయ చిన్నచిన్న వ్యాపారాలను కోలుకోలేని విధంగా ఆర్థికంగా దెబ్బ తీసింది.భారత రాజ్యాంగం కల్పించిన సామాజిక భద్రత, సంక్షేమం, రిజర్వేషన్లను తొలగించి ఉత్తర భారతానికి చెందిన ఎన్నిక చేసిన కొన్ని బిజెపి అనుకూల బడా పెట్టుబడిదారులకు మొత్తం ఆర్థిక వ్యవస్థకు అప్పగించింది. ప్రభుత్వ రంగ సంస్థలైన బిఎస్ఎన్ఎల్, ఎలిసి, బ్యాంకులు, ఓడరేవులు, రైల్వేలు, విమానాశ్రయాలు, జాతీయ రహదారులు, విద్యా, వైద్యం, ఉపాధి కల్పన తదితర ప్రభుత్వ ఆస్తులను తమ మిత్రులైన ప్రైవేట్ సంస్థలకు కారుచౌకగా కట్టబెట్టింది బిజెపి కేంద్ర ప్రభుత్వం అని అన్నారు ఈ సందర్భంగా క్రింది డిమాండ్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు

# త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసింది.బిజెపి...

## ప్రజా సమస్యలు పట్టించుకోని బిజెపి ప్రభుత్వానికి.గద్దె దింపాలి..

## సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సత్యం...




మేడ్చల్, అక్షిత బ్యూరో :

కేంద్ర బిజెపి కార్పొరేట్ మతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా. శుక్రవారం. గండిమైసమ్మలో వివిధ రంగాలలో ఉండే కార్మికులను సమీకరించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభిస్తూ సిపిఐ ఎం పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సత్యం మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజా సమస్యలను పరిష్కరించలేదు భారత్ వెలిగిపోతుంది ఆత్మ నిర్భర భారత్ మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమి వరగలేదు అని అన్నారు బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చారు ప్రతి పేదవాడి అకౌంట్లో 15 లక్షల రూపాయలు ఇస్తామని నల్లధనాన్ని తీసుకొస్తామని చెప్పారు గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదని ఎద్దేవా చేశారు బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలు విపరీతంగా పెరగడం వలన సామాన్యుల జీవనం కష్టంగా మారిందని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తున్నదని తెలిపారు అదే విధంగా అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికుల యొక్క హక్కులను కాలరాస్తున్నారు అని అన్నారు కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నారు అదేవిధంగా బిజెపి ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెస్తున్నారని దీనికి వ్యతిరేకంగా కార్మికులందరూ పోరాటాలు నిర్వహించాలని తెలిపారు కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని..కనీస పెన్షన్ నెలకు పదివేలు ఇవ్వాలని ప్రతి కార్మికుడికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా చేస్తున్నారని ప్రశ్నించే వారి పైన దేశద్రోహం కేసులు విధిస్తున్నారని కేంద్ర దర్యాప్తు సంస్థలను తమ గుప్పెట్లో పెట్టుకొని రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనాలు చేస్తుందని ప్రతిపక్ష నాయకుల మీద దాడులు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని తెలిపారు ఢిల్లీలో రైతులు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తుంటే ఆ పోరాటాలను అణిచివేయడం కోసం బిజెపి ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తుందని ఇది సరైనది కాదని తక్షణమే రైతు సమస్యలు పరిష్కారం చేయాలని రైతులకు దేశంలోని ప్రజానీకం అంత అండగా ఉండాలని కోరారు సమ్మె ర్యాలీలో సిఐటియు దుండిగల్ గండిమైసమ్మ మండల కన్వీనర్ బొడిగే లింగస్వామి సత్యం వీరమల్లు నరసింహ ఎల్లయ్య సూరి పెంటేశ్ జగన్ రాధా హంస విజయ పార్వతి అమృత బాలమణి నవనీత రవి లక్ష్మయ్య దుర్గేష్ శ్రీను ఐఎఫ్టియు నాయకులు యాకూబ్ లక్ష్మయ్య సత్యనారాయణ విజయ్ చంద్రయ్య బిక్షపతి. మున్సిపల్ కార్మికులు ఆశా అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులు ఆటో కార్మికులు భవన నిర్మాణ కార్మికులు హమాలీ కార్మికులు వివిధ పరిశ్రమంలో పనిచేసే కార్మికులు ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ఇబ్రహీంపట్నం లో ర్యాలీ నిర్వహించి రాస్తో రోకో

రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:

మోడీ నియంత్రత పోకడలు మానుకోవాలని శుక్రవారం రోజు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ కు పూలమాల వేసిన కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సామెల్ కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో శుక్రవారం తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె ? గ్రామీణ బంద్ కు ఆయన మద్దతు తెలపడం జరిగింది.మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ పరుస్తూ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రజలపై తీవ్ర భారాలను మోపుతున్నారు. నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించడంలో వైఫల్యం చెందిందని పేర్కొన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానాన్ని గాలికి వదిలేశారు. రైతంగం కోరుకున్న కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంలో హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి 200 రోజులు పని కల్పించేలా ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారు స్తోందని తెలిపారు. కార్మిక చట్టాలను బలహీనం చేసే నాలుగు రకాల లేబర్ కోడ్ లను సిద్ధం చేసి కార్మికుల ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేకతను రాజకీయంగా ఎదుర్కోలేక రామాలయం ప్రారంభోత్సవాన్ని ముందుకు తెచ్చి హిందుత్వ రాజకీయాలతో ఓటు బ్యాంకు పెంచుకొని తిరిగి అధికారంలోకి రావాలని సిద్ధమవుతుందని విమర్శించారు. రైతులు కనీసం మద్దతు ధర రుణమాఫీ సహా ఇతర వ్యవసాయ సంస్కరణలకు చట్టపరమైన హామీని డిమాండ్ చేస్తూ రైతులు ఢిల్లీలో ఆందోళన చేయడానికి దేశ రాజధానికి రాకుండా పోలీసులను ఉపయోగించి టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించి చెదరగొట్టే ప్రయత్నం సరైనది కాదని కేంద్ర ప్రభుత్వం నుంచి చర్చలకు ఆహ్వానించి రైతులకు కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీతోపాటు స్వామినాథన్ కమిటీ సిఫారసులను తక్షణమే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్నదాతల సమస్యలు పరిష్కరించాలని లేకపోతే దేశవ్యాప్తంగా పోరాటం ఉధృతం చేసి బిజెపి ప్రభుత్వం మెడలు పంచుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జంగయ్య. రైతు సంఘం జిల్లా నాయకులు వెంకటేష్. కెవిపిఎస్ జిల్లా నాయకులు ఆనంద్ . జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు నూతన గంటి పురుషోత్తం. మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చెనమోని శంకర్. అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు బాలమణి.ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చరణ్. డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జెగన్. సిఐటియు మున్సిపల్ కన్వీనర్ ఎల్లేశ ,మండల కన్వీనర్ బుగ్గరాములు. రైతు సంఘం మండల కార్యదర్శి చీమల ముసలయ్య. ఎస్ఎఫ్ఐ మండల కార్య దర్శి అధ్యక్షులు శ్రీకాంత్. వంశీ పి సి డబ్ల్యూ మండల నాయకులు మల్లెల దశరథ. మీరబాయ్. వెంకటేష్. ఎస్ఎఫ్ఐ మండల నాయకులు తరంగ్. సాయ్యాఫ్. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు. గణేష్. గణేష్. కెవిపిఎస్ మండల నాయకులు ఎర్వుల వీరేషం.మల్లెల నర్సింహా. యాదగిరి.మత్స్య కార్మిక సంఘం మండల నాయకులు బిక్షపతి. బాలరాజ్. అంగన్వాడి టీచర్లు. భారతమ్మ. అండాలు. మున్సిపల్ వర్కర్స్ యాచారం సురేష. చెరుకూరి రాములు. గ్రామపంచాయతీ వర్కర్స్. ఐలమ్మ రాములమ్మ. మధ్యాహ్న భోజన కార్మికులు. ప్రేమలత. అంశమ్మ పుష్పము గ్రామపంచాయతీ కారోబార్లు బిల్ కలెక్టర్. ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు



# గురుకుల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల ఆత్మహత్యలను నివారించాలి

### దళితుల రక్షణ కోసం మరిన్ని కఠిన చట్టాలను తీసుకోవాలి

### - తహశీల్దార్ కి మెమొరండం అంత చేత

### - బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు పూదరి ధనుంజయ్

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు పూదరి ధనుంజయ్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులపై జరుగుతున్న ఆత్మహత్యల విషయంలో ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ మెమోరాండం అందజేశారు. దళితులపై జరుగుతున్న అవమాని యమైన దాడుల విషయాలలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ఉదాసీనత వైఖరిని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రభుత్వం యొక్క నిరంకుశ మైన పరిపాలన విధానాలను నిరసిస్తూ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేకమైన చర్యలను ఖండిస్తూ రాష్ట్రంలోని నలుమూలల నిరసన ప్రదర్శనలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూదరి





శ్యామ్, పొంగువాల లింగస్వామి, జంపాల ఆంజనేయులు, కొమ్ము సత్తయ్య, పానుగంటి శ్యాంసుందర్, కోరే యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధిత కుటుంబానికి హార్దిక సహాయం అందజేసిన వెంకటయ్య

### ప్రార్థించే పెదాల కన్నా .....చేయూతనిచ్చే చేతులు మిన్న.....

### ఫౌండేషన్ చైర్మన్ ఋషిపాక వెంకటయ్య



**మునుగోడు ,అక్షిత ప్రతినిధి:**

ప్రార్థించే పెదాల కన్నా చేయూతని చేతులు మిన్న అనే నినాదంతో దీవెన ఫౌండేషన్ చైర్మన్ ఋషిపాక వెంకటయ్య మునుగోడు మండల పులిపలుపుల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం గోలి ఆదినారాయణ కి షుగర్ రావడం వలన ఇన్ఫెక్షన్ ఐ కాలు తీసేయడం జరిగింది. అదేవిధంగా ఆయన భార్యకి ఇటీవలే కిడ్నీ సర్జరీ కావడం వలన కుటుంబం గడవడమే చాలా కష్టంగా ఉంది గ్రామస్తుల ద్వారా దీవెన ఫౌండేషన్ తెలుసుకొని వారి పరిస్థితి గురించి తెలుసుకొని చైర్మన్ ఋషిపాక వెంకటయ్య కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి శుక్రవారం నాడు మునుగోడు లోని వారి ఇంటి వద్దకు చేరుకొని వైద్య ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేను దీవెన ఫౌండేషన్ ఏర్పాటు చేసి నిరుపేద కుటుంబాల అండగా ఉండేవిధంగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఫౌండేషన్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని వారు అన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు మరెన్నో చేపడుతామని పేదల ఆకలి తీర్చడమే ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పరమేష్, సీనియర్ జర్నలిస్టు సైదులు, మాగి మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోరం లేక వీగిపోయిన అవిశ్వాస పరీక్ష

**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి .**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో టిఆర్ఎస్ బిజెపి పార్టీ కౌన్సిలర్లు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్పర్సన్ కప్పరి స్రవంతి చందు పైన పెట్టిన అవిశ్వాస తీర్మానంలో కోరం లేక వీగిపోయింది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 24 మంది కౌన్సిలర్ ఉండగా బిఆర్ఎస్, బిజెపి పార్టీకి చెందిన 17 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి గత నెల 17వ తారీఖున జిల్లా కలెక్టర్ కు అవిశ్వాస నోటీసు అందించారు. తధానంతరం శుక్రవారం రోజున అవిశ్వాసం తీర్మానం నిర్వహించాల్సిందిగా కలెక్టర్ నిర్ణయించారు. ఇబ్రహీంపట్నం కేంద్రంలో గల మున్సిపల్ కార్యాలయంలో జరుగు ఈ సమావేశానికి భారీ పోలీస్ బందోబస్తు మధ్య శుక్రవారం రోజున 11 గంటలకు ఆర్డిఓ అనంతరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ప్రారంభం కాగా 24 మందిలో 2/3 మెజార్టీ కౌన్సిలర్లు హాజరు కావలసి ఉంది. కానీ కౌన్సిలర్లు ఎవరు 11 గంటలకు రాకపోవడంతో 11ఒ30 నిమిషాల వరకు వేచి చూశారు. అనంతరం 11ఒ30 నుండి 12ఒ30 వరకు సమావేశాన్ని వాయిదా వేశారు. అప్పటికి ఏ ఒక్క కౌన్సిలర్ హాజరు కాకపోవడంతో అవిశ్వాస తీర్మానం విరిగిపోయినట్లు ఆర్డిఓ






అనంతరెడ్డి అధికారికంగా మీడియా కు తెలిపారు. మళ్లీ ఒక సంవత్సరం వరకు ఎలాంటి అవిశ్వాస పరీక్షకు తావు లేదని ఆయన మీడియాకు తెలియజేశారు. దీంతో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ తో పాటు, నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ తాకినట్టు అయింది. కాంగ్రెస్ పార్టీ నుండి తిరిగి మున్సిపాలిటీ చైర్మన్ గా కప్పరి స్రవంతి చందు కొనసాగుతారని ఆర్డిఓ అనంతరెడ్డి మీడియాకు తెలియజేశారు.

# బండ నాగారం గ్రామపంచాయతీ సిబ్బందినీ...! సన్మానించిన స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ కార్యదర్శి.... !!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బండ నాగారం గ్రామంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ సెక్రటరీ భరత్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది మానేపల్లి, బాల్,రాజు,ఇజ్జగిరి కిష్టయ్య, బుసారాజు శ్రీనివాస్ లను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, నిరంతరం ప్రజాసేవలో ఉంటూ ఊరు వాడ పరిశుభ్రంగా



ఉంచుతూ గత వారం రోజులుగా పారిశుధ్య పనులను నిర్వహించి నందుకు సన్మానించారు. అనంతరం ఐ హెచ్ హెచ్ ఎల్ పెండింగ్ బిల్లులను మంజూరు చేశారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు పంచాయతీ సెక్రెటరీ భరత్ కుమార్ పారిశుధ్య పనులను గ్రామంలో వివిధ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో. కారోబార్ ఎర్రోజు శ్రీనివాస్, కొల్ల వెంకట్ రెడ్డి, ఈదులకంటి మల్లారెడ్డి, ప్రసన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ బందు, సమ్మెలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయం ధర్మభిక్షం భవన్ వద్ద అఖిల భారత రైతు సంఘం, ఎఐవై ఎఫ్, ఎఐటియుసి, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, ఎఐటియుసి ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు , ఉద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటవలసిన అవసరం వుందని అన్నారు. హిట్ అండ్ రన్ చట్టం తీసుకుని రావడం వలన




వాహన ప్రనాదాలలో డ్రైవర్ కు పదిలక్షల రూపాయల జరిమానా తో పాటు ఏడు సంవత్సరాల కారాగార శిక్షను అమలుచేసే చట్టాలను తక్షణమే ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు గుట్టుబాటు ధర కల్పించాలని, రైతులకు పసల్ భీమా యోజన పథకం అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామి పథకాన్ని విస్తరించి రోజుకు 800/- కూలి అందించాలని,పని రోజులను 200 రోజులకు పెంచాలని అన్నారు. స్వామి నాథన్ కమిటీ సిఫారసు లు అమలు చేయాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ను విస్తరించి 14 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలని, ధరల పెరుగుదలను అరికట్టాలని డిమాండ్ చేశారు.

# పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు


## – పట్టించుకొనే నాధుడు లేడా
## – కరువైన గ్రామ పంచాయతీ, అధికారులు పర్యవేక్షణ

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల కేంద్రం మేజర్ గ్రామ పంచాయతీ లో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్న పట్టించుకొనే నాధుడు



లేడు.మండల కేంద్రం నడిబొడ్డున ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎదురుగ శుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర వున్నా హై మాక్స్



లైట్స్, బీసీ కాలనీ లో విధి దీపాలు వెలుగుతున్న అధికారులు మాకు ఎం సంబంధం లేదు అన్నట్లు చూస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు పర్యవేక్షణ కరువై వారి నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను గ్రామ పంచాయితీ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో వీధిదీపాలు నిరంతరం వెలుగుతూనే ఉంటాయి. పగలు రాత్రి తేడా లేకుండా వెలుగు తుండంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుంది. దీని పై సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లో వీధిలైట్లకు ప్రత్యేక స్విచులు ఏర్పాటు చేయాలని ప్రజలు తదితరులు కోరుతున్నారు.

# ఫ్లై ఓవర్లు అంటేనే ఎల్.బి.నగర్ నియోజకవర్గం

## ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**





ఎల్.బి.నగర్ నియోజకవర్గం పరిధిలోని ఆలేఖ్య టవర్స్ వద్ద నూతనంగా నిర్మించిన స్కై ఫ్లై ఓవర్ పనులను శుక్రవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులచే కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపుగా స్కై ఫ్లై ఓవర్ పనులు పూర్తి కావడం జరిగింది అని తెలిపారు. గత ఎన్నికల సమయంలో పనులు కొంతమేర మందగించడం జరిగింది అని తెలిపారు. ప్రస్తుతం పూర్తి స్థాయిలో పనులు కావడం వల్ల సంతోషం వ్యక్తం చేశారు .ఇట్టి స్కై ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే పూర్తి స్థాయిలో ట్రాఫిక్ సమస్యల పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుంది అని తెలిపారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఫ్లై ఓవర్లు మరెక్కడా లేవని తెలిపారు. ప్రజలకు సుఖవంతమైన ప్రయాణం కల్పించాలని ఉద్దేశ్యంతో నియోజకవర్గ పరిధిలోని ప్రధాన ట్రాఫిక్ ఉన్న రహదారులు గుర్తించి అక్కడ ఫ్లై ఓవర్లు నిర్మించి ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరికొన్ని చోట్ల ఎక్కడెక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతున్నాయో గుర్తించి అక్కడ కూడా నూతన ఫ్లై ఓవర్లు నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జీ .హెచ్. ఎం.సీ. ప్రాజెక్ట్ అధికారులు దేవనంద్, రవీందర్ రాజు, పరమేష్ , రోహిణి, కార్తిక్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, చిరంజీవి, మధు సాగర్,కిరణ్, బంటి ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు

**వరంగల్ ,అక్షిత బ్యూరో:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు...ఈ సందర్భంగా ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు...రాష్ట్ర మరియు వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలంతా బాగుండాలని సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నట్లు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు.



# రాష్ట్ర ద్వితీయ శ్రేణి సర్టిఫికెట్స్ అందుకున్న రాజగోపాల్ పేట విద్యార్థులు..



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

రాజగోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేశ్ పాండే ఫౌండేషన్ అధ్వర్యంలో “స్కిల్ ఇన్ విలేజ్” కార్యక్రమంలో భాగంగా ఈ నెల రోజులుగా విద్యార్థులను జూనియర్ మరియు సీనియర్ విభాగాలు జరిగిన పోటీ పరీక్షలలో తెలంగాణ రాష్ట్ర స్థాయి పరీక్షలో రాజగోపాల్ పేట ఉన్నత పాఠశాల విద్యార్థులు సీనియర్ లెవెల్ లో ద్వితయశ్రేణి విజయం సాధించిన సందర్భం గా పాఠశాల విద్యార్థులను మరియు ప్రధానోపాధ్యా యుడు కనకయ్య ను సన్మానించారు అనంతరం ప్రధానోపధ్యాయులు మాట్లాడుతూ సంస్థ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ వారి సేవలను ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని, సెంటర్ టీచర్ గందమల్ల యాదగిరిని , క్లస్టర్ హెడ్ సంతోష్ , క్లస్టర్ ట్రైనర్ అనుపమ, టీచర్ శిల్ప లను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జజల చందు,కమల్ షరీఫ్, ఈజారుద్దియన్ , విద్యార్థుల తల్లిదండ్రులు ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఏర్పాట్లను పూర్తి చేయాలి ..జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ జాతర పనులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం పరిశీలించారు.జాతర కు వచ్చే భక్తుల కోసం జరుగుతున్న స్నాన ఘట్టాలను, పబ్లిక్ టాయిలెట్స్ పనులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా వెహికల్ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి పోలీస్ శాఖ వారికి తగు ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశించారు. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లు, పనులు చేపడుతున్న వివిధ శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఏవైనా పనులు అసంపూర్తిగా ఉన్నట్లయితే వాటిని శనివారం నాటికి పూర్తి చేయవలసిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమీక్ష సమావేశానికి ముందు అమ్మవార్లను కలెక్టర్ దర్శించుకున్నారు.గ్రామంలోని నర్సరీని సందర్శించి నర్సరీలో పెంచుతున్న వివిధ రకాల మొక్కలను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిషోర్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఆత్మకూరు సిఐ సంతోష్, ఈవో శేషగిరి, పంచాయతీరాజ్ డిఇ లింగారెడ్డి, ఎస్ఆర్ఎస్పి డిఈ వేణుగోపాల్, ఎలక్ట్రిసిటీ ఏఈ రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, ఏపీవో రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# “మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే..కలెక్టర్ హరి చందన



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

“మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది ఓటు ద్వారా ఇచ్చిన అధికారంతోనే అన్ని నిర్ణయించబడతాయి. అందువల్ల ప్రతి ఒక్కరు ఓటు వేయడమే కాకుండా సరైన నాయకున్ని ఎన్నుకోవాలి” అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరిచందన దాసరి కళాశాల విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఎన్నికల పై నిర్వహించిన స్వీప్ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల విద్యార్థులకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత మొదటిసారిగా వచ్చిన ఓటు హక్కు అనే అధికారం ద్వారానే నిత్యజీవితంలో అన్ని వస్తాయని ,దీనిని దృష్టిలో ఉంచుకొని ఎవరిని ఎన్నుకోవాలో నిర్ణయించుకోవాలని అన్నారు. మనం ఎన్నుకున్న పాలకుల ద్వారానే పరిపాలన జరుగుతుందని, అందువల్ల అందరూ ఓటు వేయాలని, సరైన వారికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. “ అధికారం మీ చేతుల్లోనే ఉంది. ఓటు అనే అధికారం ద్వారానే వ్యవస్థ లో అన్ని నిర్ణయించబడుతాయి”. అని అన్నారు. ఒక్కోసారి ఒక్క ఓటుతో నిర్ణయం ఆధారపడి ఉంటుందని అన్నారు. విద్యార్థుల చదువు, లక్ష్యసాధనపై ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని, ఎంతో మంది ఆటో డ్రైవర్ల పిల్లలు ,హమాలీ పని చేసే వారి పిల్లలు సైతం ఐఏఎస్ లు అయ్యారని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మనం ఎన్నుకునే లీడర్ల ద్వారానే విద్య అవకాశాలు సైతం వస్తాయని, భవిష్యత్తును నిర్ణయించే ఓటును సక్రమంగా వినియోగించుకోవాల్సిన బాధ్యత యువ ఓటర్ల పై ఉందని పునరుద్ఘాటించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కిరణ్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్ ,స్వీప్ నోడల్ అధికారి అరుణ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వీప్ అవగాహన కార్యక్రమానికి హాజరైన విద్యార్థులచే ఓటు ప్రతిజ్ఞ చేయించారు.

# ప్రభుత్వ పాఠశాలలో నులి పురుగుల మందు పంపిణీ

**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:**

నులి పురుగుల మందు ,చర్మ అంటువ్యాధుల నివారణ కోసం మందులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు కరాడి శీలత అనిల్ కుమార్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ చేతుల మీదుగా ఉమార్ ఖాన్ గూడ ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం నందు నులి పురుగుల మందులను అలాగే చర్మ అంటువ్యాధుల నివారణ కోసం మందును పంపిణీ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరాడి శ్రీలత అనిల్ కుమార్ కౌన్సిలర్ బిజెపి ఫ్లోర్ లీడర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేటందుకు శారీరక అలాగే మానసిక ఉల్లాసం కోసం పిల్లలు ఎదుగుదల కోసం భవిష్యత్తులో ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో నులి పురుగుల మందులను అలాగే చర్మ అంటూ వ్యాధుల నివారణ కోసం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా వేసుకోవాలి దానికోసం తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వ వైద్య సిబ్బంది సరూప , అంగన్వాడీ టీచర్లు సానం మంగమ్మ , ఆశ వర్కర్లు కవాడపు మాధవి మల్లారెడ్డి, గడ్డం సుగుణమ్మ స్థానిక విద్యార్థులు అలాగే విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# పల్లెల్లో ప్రగతి పనుల పూర్తిపై దృష్టి సారించాలి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

మండల పరిషత్ అభివృద్ధి అధికారులు గ్రామాలలో తాగునీరు, పరిశుభ్రతతో పాటు, నిర్మాణ పనుల పూర్తి పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఎంపీడీవోల సమీక్ష సమావేశానికి ఆమె హాజరయ్యారు. అంగన్వాడి కేంద్రాలలో నిర్మించనున్న టాయిలెట్లు, సిసి రోడ్లు, సబ్ సెంటర్ల పూర్తికి ప్రాధాన్యత ఇవ్వాలని ,ఇంజనీరింగ్ అధికారులు సైతం త్వరితగతిన ఈ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవోలు గ్రామాలలో తాగునీటి పరిస్థితిని విశ్లేషించాలని, ఏ గ్రామానికి ఎక్కడ నుండి తాగు నీరు వస్తున్నది, ఎంతవరకు వస్తున్నది అన్న విషయాలను తెలుసుకోవాలని, గ్రామీణ త్రాగునీటి సరఫరా పనులపై దృష్టి సారించాలన్నారు. గ్రామాలలో పరిశుభ్రత పై దృష్టి సారించాలని ,వేసవి దృష్ట్యా ఎక్కడ మొక్కలు ఎండిపోకుండా చూడాలని, ఉపాధి హామీ పథకం కింద మెటీరియల్ కాంపోనెంట్ పనులపై దృష్టి సాధించాలని, సాధ్యమైనంత ఎక్కువగా పనులు గుర్తించాలని ఆదేశించారు. పధానమంత్రి విశ్వకర్మ పథకం కింద ఆయా మండలాల వారీగా చేతి వృత్తుల వారిని గుర్తించి లక్ష్యాన్ని నిర్దేశించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యతనిచ్చి నూటికి నూరు శాతం వీటిని పూర్తి చేసి తీరాలని ,అలాగే ప్రాథమిక



ఆరోగ్య ఉప కేంద్రాల పూర్తిపై దృష్టిసారించా లన్నారు. మంజూరు ఇచ్చిన సిసి రోడ్లన్నింటిని వెంటనే పూర్తిచేసేలా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ రుణాల మంజూరు, ప్రధాన మంత్రి బీమా పథకం కింద అసంఘటిత కార్మికులందరూ నమోదయ్యేలా పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని, గ్రామపంచాయతీ స్వీపర్లు ,ఉపాధి హామీ కూలీలందరిని నమోదు చేయాలని ఆదేశించారు. అంతకుముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఆయా అంశాల వారీగా ఎంపీడీవోలతో సమీక్షిస్తూ పనుల పూర్తికి సమయాన్ని నిర్దేశించారు. ఈ సమావేశానికి జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండలరావు ఎల్డీఎం శ్రామిక్ తదితరులు హాజరయ్యారు.

# రైతు, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి

**-పదేళ్ల అధికారంలో ఉన్న కార్మికులకు బిజెపి ప్రభుత్వం చేసింది ఏమి లేదు**

**- బి ఆర్ టి యు ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ విజయవంతం - పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించిన కార్మిక సంఘాల నాయకులు**

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులు, కార్మికులు, కర్షకుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఈ విధానాలను అందరూ ఏకమై వ్యతిరేకించాలని బి.ఆర్.టి.యు రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీలు అన్నారు. కార్మిక కర్షక ప్రజాసంఘాల పిలుపుమేరకు శుక్రవారం నిర్వహించిన గ్రామీణ భారత్ బందులో బి ఆర్ టి యు అనుబంధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై తమ నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఎన్నో ఏండ్లుగా పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసేందుకు కార్మికులకు 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 18 గంటల పని విధానాన్ని అమలులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుందని దీన్ని కార్మికులంతా తిప్పి కొట్టాలన్నారు. కార్మికుల హక్కులను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం వాటిని కాలరాసేందుకు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. ఢిల్లీలో రైతుల ఆందోళన విరమణ సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్దతు ధర చెల్లిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయడం లేదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల్లో కూడా అమలు చేయాలని కార్మికులు కోరుతుంటే ఉపాధిహామీకి నిధులు తగ్గించి దాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ను కేటాయించి ప్రతి కూలికి 200 రోజుల పని దినాలు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడా బాబులకు కొమ్ముకాస్తూ రైతు కార్మిక కర్షకులను వంచన చేస్తుందని అందరూ ఏకమై రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, కార్మిక సంఘాల నాయకుడు శివరాం, %జషఫ% హమాలీ, రైస్ మిల్లు హమాలీ, బజారు ముఠా హమాలీ, సివిల్ సప్లై హమాలీ, మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీ, ఆశా, బట్టల షాప్ గుమ్మస్తాలు, మిల్లు డ్రైవర్స్, ఆటో కార్మికులు బాలరాజు, శ్యామ్, జానయ్య, సైదులు, లింగయ్య, దుర్గయ్య మచ్చు రవి, లావురి. శ్రీను, సైదులు, వెంకన్న, వలదాసు. మధుసూదన్, సోమయ్య, వేంకటాద్రి, ఏసు, కొండూరి. వెంకన్న, కందుల. వెంకన్న, మంజుల, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో మొక్కలు చెల్లించిన బచ్చలికూరి నాగరాజు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో కి రావడం తో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు మేడారం సమ్మక్క సారలమ్మ దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ జెర్రిపోతుల సత్యనారాయణ నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు సోమనబోయిన సాయి నవీన్ గుండు మహేష్ సుంకర భూచక్రవర్తి జెర్రిపోతుల బాబి షేక్ మహబూబ్ పాషా షేక్ సైదా పాషా జాన్ పాషా అజీద్ సోహెల్ బడేమియా గరిడెపల్లి నాగరాజు బచ్చలకూరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.